4 పేజీలు 7 నయాపైసలు ANDHRA JANATHA

200159

HYDERABAD REGD. NO. H. 634

ఆంధ్రజనత చందా వివరాలు
[illegible]
మేనేజర్, ఆంధ్ర జనత, గాంధీ భవనం, హైదరాబాదు.

ఆంధ్రజనత

హైదరాబాద్, గురువారం 24-12-1959
సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం
సంపుటి 5 సంచిక 180

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితుల, జిల్లా పరిషత్తుల చట్టం 1959
తెలుగు ప్రతి. 0-80. న. పై.
ఉర్దూ ప్రతి. 1-25. న. పై.
ప్రతులకు, జయభారత్ బుక్ డిపో
* పోస్టేజి అదనము. సుల్తాన్ బజార్, హైద్రాబాద్-(ఆం. ప్ర.)

సాధ్యమైనంత త్వరలో తెలంగాణాలో మునిసిపల్ ఎన్నికలు

ప్రభుత్వం సంకల్పించినట్టు మంత్రి సంజీవయ్య వివరణ

ఉభయ శాసనసభల శీతాకాల సమావేశాలు సమాప్తి

హైద్రాబాద్, డిసెంబర్ 23

తెలంగాణా ప్రాంతంలో సాధ్యమైనంత త్వరలోనే పురపాలక సంఘాల ఎన్నికలను జరిపించాలని ప్రభుత్వం వాంఛిస్తున్నట్టు కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య నేడు రాష్ట్ర ఎగువ సభలో ప్రకటించారు.

హైద్రాబాద్ జిల్లా పురపాలక సంఘాల (ఆంధ్రప్రదేశ్) సవరణ తెలంగాణా ప్రాంతీయ సంఘం బిల్లుపై చర్చకు సమాధానమిస్తూ పైవిధంగా పేర్కొన్నారు. సందర్భంలో ఆయన పైవిధంగా అన్నారు.

బిల్లును నేటి ఉదయం అసెంబ్లీ ఆమోదించినది.

ఎక్కువ సేపు చర్చ జరగకుండానే సభ బిల్లును ఆమోదించినది.

10,87,900 రూపాయల మేరకు సప్లిమెంటరీ డిమాండ్లను కూడా సభ ఆమోదించినది.

అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబంధించిన ఓటర్ల జాబితాలే మునిసిపల్ ఎన్నికలలో ఉపయోగించటానికిగాను బిల్లు ఉద్దేశించ బడినది.

రెవిన్యూ ఉత్తర్వులపై అప్పీళ్లు

రెవిన్యూ బోర్డు ఉత్తర్వులపై పునః పరిశీలించి, రెవిన్యూ మంత్రి జారీ చేసిన ఉత్తర్వులు చెల్లుబడి అయ్యేటట్టు మరో బిల్లును సభ ఆమోదించింది.

రెవిన్యూ బోర్డు ఉత్తర్వులపై అప్పీళ్ళను పరిష్కరించే అధికారం ప్రభుత్వానికి లేదని పూర్వం హైకోర్టులో సింగిల్ బెంచ్ తీర్పు యిచ్చినదనీ, తర్వాత గత ఏప్రిల్ లో డివిజన్ బెంచ్ అన్యథా తీర్పు తెచ్చినదనీ రెవిన్యూ మంత్రి ఈ సందర్భంలో వెల్లడించారు. ఇది ఇలా ఉండగా సింగిల్ బెంచ్ తీర్పుపై సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోవటం జరిగిందనీ, సుప్రీంకోర్టు తీర్పు ఇంకా రాలేదనీ కూడా ఆయన తెలియజేసారు పరిపాలనా సౌకర్యాల దృష్ట్యా ఈ బిల్లు అవసరమని ప్రభుత్వం భావించినట్టు ఆయన వివరించారు.

రెవిన్యూబోర్డు ఉత్తర్వులపై 1200 అప్పీళ్ళను మంత్రి పరిష్కరించారు.

ఎక్కువసేపు చర్చజరగ కుండానే సభ బిల్లును ఆమోదించినది.

పై బిల్లులను ఆమోదించిన తరువాత కౌన్సిలు శీతాకాలపు సమావేశాలు ముగిసినవి. అసెంబ్లీ శీతాకాల సమావేశాలు కూడా ముగిశాయి.

అప్రోప్రియేషన్ బిల్లుకు కౌన్సిల్ ఆమోదం

అప్రోప్రియేషన్ బిల్లును, హైద్రాబాద్ జిల్లా మునిసిపాలిటీల సవరణ బిల్లును ఆమోదించినఅనంతరం కౌన్సిల్ సమావేశం నేడు నిరవధికంగా వాయిదా పడింది.

ఆర్థిక, ప్లానింగ్ శాఖల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రతిపాదించిన అప్రోప్రియేషన్ బిల్లుపై చర్చ సుదీర్ఘంగా విద్యా కార్యక్రమాలకు అధిక నిధులు కేటాయించాలని సభ్యులు కోరారు. [illegible] సభ్యులు [illegible] విద్యా సంస్థలను అధిక సంఖ్యలో స్థాపించాలని కోరారు.

చర్చకు సమాధానమిస్తూ శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి విద్యా కార్యక్రమాలకు రాష్ట్రంలో ప్రభుత్వం ప్రస్తుతం [illegible] మొత్తాన్ని ఖర్చు చేస్తున్నదన్నారు. జిల్లాకొక పాలిటెక్నిక్ ను స్థాపించటం ప్రభుత్వం లక్ష్యమనీ, [illegible] ధనం లభించగానే ఈ లక్ష్యం [illegible] పూర్తిచేయ గలదని అన్నారు.

అసెంబ్లీ ఆమోదం

రాష్ట్ర రిజర్వ్ పోలీసు ఫండులో నుంచి సప్లిమెంటరీ డిమాండుల మొత్తం 10,87,900 రూపాయలు తీసుకోడానికి ప్రభుత్వానికి అధికారమిస్తున్న అప్రోప్రియేషన్ బిల్లును నేడు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించినది.

ప్రమాదం తెచ్చిన ప్రణయ లేఖ

ఢాకా, డిసెంబర్ 22

ఒక గ్రామస్థుడు తన భార్యకు వ్రాసిన లేఖలోని విషయాలు సైనిక శాసనం క్రింద నేరంగా పరిగణింపబడిన సంఘటనను నేడిక్కడి పత్రికలు ప్రకటించినవి.

సైనికకోర్టు పరిశీలనలోఉన్న ఈ కేసులో నిందితుడు పూర్ణేందు బికాస్ దొరరి చిటగాంగ్ జిల్లా పాన్‌పురా నుంచి అదే జిల్లాలో గోముధీలో ఉన్న తన భార్యకు ఒక లేఖ వ్రాశారు. ఆ లేఖలో ఆయన ప్రజలను భయాందోళనలను చేసే విషయాలు వ్రాశారట. అలా చేయటం సైనిక శాసనం ప్రకారం నేరం. ఈ నేరానికి గరిష్ఠ శిక్ష 14 సంవత్సరాలు.

నేపాల్‌లో మారు వేషాలతో చైనావారి ప్రవేశం?

"కల్పన" కథనం

ఖాట్మాండూ, డిసెంబర్ 22

నేపాల్‌కు వాయువ్యంగా, నేపాల్, టిబెట్ సరిహద్దు గ్రామం ముస్తాన్వ లోనికి మారు వేషాలతో చైనావారు ప్రవేశించినట్లు "కల్పన" అనే ప్రభుత్వ పక్ష పత్రిక నేడు ప్రకటించినది.

ఈ గ్రామం లోనికి 1200 మంది టిబెట్ వాసులు ప్రవేశించినట్లు ముస్తాంగ్ రాజకుమారుడు అన్నట్లు కూడా ఈ పత్రిక వెల్లడించింది. ప్రస్తుతం నేపాల్ రాజు మహేంద్రతో పర్యటన చేస్తున్న ఒక విలేఖరి ఈ వార్త పంపినట్లు తెలుస్తున్నది. మహేంద్ర వాయువ్య నేపాల్ లో పర్యటిస్తున్నారు.

హాంకాంగ్‌కు శ్రీ పార్థసారథి రాక

నేడే ఢిల్లీకి ప్రయాణం

హాంకాంగ్, డిసెంబర్ 23

ఇండియా, చైనా సరిహద్దు సమస్యపై సంప్రదింపుల నిమిత్తం ప్రభుత్వంచే పిలువబడిన చైనాలోని ఇండియా రాయబారి శ్రీ పార్థసారథి కాంటన్ నుంచి నేడిక్కడకు వచ్చారు.

రేపటి ఉదయం ఆయన ఇక్కడ నుంచి ఢిల్లీకి వెళ్ళడానికి ప్రయాణపు ఏర్పాట్లు జరిగాయి

జపాన్‌లో గని ప్రమాదం

మరో 18 మంది మరణం

టోక్యో, డిసెంబర్ 23

జపాన్‌లో ఉత్తర క్యుషు ప్రాంతంలో ప్రేలుడు జరిగిన గనిలో చిక్కుకున్న 18 మంది గని కార్మికులు మరణించినట్లేనని అధికార వర్గాలవారు వెల్లడించారు

ఐసెన్‌హోవర్ వాషింగ్టన్ చేరిక

వాషింగ్టన్, డిసెంబర్ 23

తన సౌహార్ద్ర యాత్రను జయప్రదంగా ముగియకొని నేటి అర్ధరాత్రి అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ తిరిగి వచ్చిన సందర్భంలో చలిని లెక్కచెయ్యకుండా 2, 3 వేల మంది ప్రజలు ఆయనకు బాణాసంచా ప్రేల్చులతో స్వాగతం ఇచ్చారు.

అధ్యక్షుని విమానం సెంట్ ఆండ్రూస్ విమానాశ్రయంలో దిగగానే ఆయన సతీమణి ముందుగా ఆయనకు స్వాగతం చెప్పింది.

ఎర్నాకుళంలో స్వీడన్ ప్రధాని

ఎర్నాకుళం, డిసెంబర్ 23

స్వీడన్ ప్రధాని శ్రీ ఎర్లాండర్ నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

కొచ్చిన్ మహా రాజాలు పూర్వం నివసించి కాలంలో నివసించిన భవనాలలో ఆయనకు విడిది ఏర్పాటు చేసారు.

స్వీడన్ ప్రధాని వెంట ఆయన సతీమణి, స్వీడన్ రాయబారి, కేరళ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ రాఘవాచారి కూడా వచ్చారు.

ఆయన కొద్దిసేపు ఇక్కడ ఒక లాంచీలో విహరించారు.

డిగాల్ ఆసియా పర్యటన సంకల్పం

పారిస్ పత్రిక సూచన

పారిస్, డిసెంబర్ 23

అధ్యక్షుడు డిగాల్ అమెరికా యాత్ర అనంతరం ఆసియా రాజ్యాలను సందర్శించి [illegible] విధానాన్ని అనుసరిస్తున్న ప్రధాని నెహ్రూతో అధ్యక్షుడు సుకర్నోల వంటి ప్రముఖ ఆసియా నాయకులతో చర్చలు జరపాలని భావిస్తున్నట్లు స్వతంత్ర పత్రిక "కంబాట్" నేడొక వార్త ప్రకటించింది ఈ వార్త ఏ విధంగా లభించిందో వెల్లడించకపోయినా డిగాల్ యాత్రకు ఎక్కువ అవకాశాలున్నట్లు ఈ పత్రిక భావించింది.

ఆగ్రా సమీపంలో విమాన ప్రమాదం

5 మంది వైమానిక దళాధికారుల మృతి

న్యూఢిల్లీ, డిసెంబర్ 23

భారత వైమానిక దళానికి చెందిన ఒక రవాణా విమానం నేటి ఉదయం ఆగ్రా ప్రాంతంలో ప్రమాదానికి గురైన కారణంగా అందులో ఉన్న 5 మంది మరణించినట్లు రక్షణ మంత్రిత్వశాఖ నేడొక ప్రకటన చేసింది.

ఈ ప్రమాద కారణాలను విచారించడానికి విచారణకోర్టును ఏర్పాటుచేస్తూ ఉత్తర్వు లివ్వబడ్డాయి. ఈ ప్రమాదంలో ఈ క్రింది వారు మరణించినట్లు ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

ఫ్లైట్ లెఫ్టినెంట్ జె. పి. అహ్లూవాలియా, ఫ్లైట్ లెఫ్టినెంట్ కె. బి. నాగరాజన్, ఫ్లైట్ లెఫ్టినెంట్ ప్రభాకర్ సింగ్, [illegible] సార్జంట్ కు మార్ ఛటర్జీ, సార్జంట్ శాస్త్రి వెంకట సుబ్రహ్మణ్యం. మృతులకుటుంబాలకు వార్త తెలియజేయబడింది.

పంజాబ్ అసెంబ్లీ సుదీర్ఘ సమావేశాలు

నిరసనగా ప్రతిపక్ష సభ్యుల నిష్క్రమణ

చండీఘడ్, డిసెంబర్ 23

సుదీర్ఘమైన సమావేశాలు జరిపి సమస్యలన్నిటినీ పూర్తి చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించిన తీర్మానానికి నిరసనగా శాసనసభలోని ప్రతిపక్షాలన్నీ సభనుంచి నేడు నిష్క్రమించాయి.

పంజాబ్‌లో ఇటీవల జరిగిన అల్లరి, [illegible] తనం ముదలైన విషయాలపై ప్రతిపక్ష సభ్యులు తమవాదాన్ని వినిపించే సావకాశం లేకుండా ప్రభుత్వం చేసినందని ప్రతిపక్ష నాయకుడు శ్రీ రామకిషన్ విమర్శించారు.

డిసెంబర్ 27 వ తేదీని లంచగొండితనాన్ని బహిరంగపరచే రోజుగా ప్రతిపక్షాలన్నీ పరిగణించి కైరాన్ మంత్రివర్గం బర్తరఫ్‌ను కోరుతాయని ఆయన అన్నారు.

ఈ నిష్క్రమణ చర్యముందుగా యోచించి చేసినదేనని పరిశ్రమలమంత్రి శ్రీ మోహన్‌లాల్ ఆ తరువాత అన్నారు.

కేరళలో హింసా చర్యల పెరుగుదల

గవర్నర్ సలహాదారు వివరణ

త్రివేంద్రం, డిసెంబర్ 23

గత కొద్ది రోజులుగా కేరళలో హింసా చర్యలు పెరిగాయనీ, అయినా అవి అంత ప్రధానమైనవి కావనీ గవర్నర్ సలహాదారు శ్రీ పి. వి. రావు నేడు విలేఖరుల గోష్ఠిలో చెప్పారు. ఇటువంటి చర్యలను అరికట్టడానికి ప్రభుత్వం చర్యలను తీసుకుంటున్నదనీ, రాజకీయ పక్షాలన్నీ ప్రభుత్వంతో ఈ విషయంలో సహకరించడం అవసరమనీ ఆయన అన్నారు.

ఎన్నికల ఏర్పాట్లన్నీ పూర్తి అయ్యాయనీ, ఎన్నికల సందర్భంలో ఇందోబస్తు నిమిత్తం ఆంధ్ర, మైసూర్, మద్రాస్ రాష్ట్రాల నుంచి కేరళకు పోలీసు బలగం రాగలదని కూడా ఆయన అన్నారు. ఫిబ్రవరి 2వ తేదీనే ఎన్నికల ఫలితాలు ప్రకటించ వచ్చునని తాను ఆశిస్తున్నాననీ ఆయన అన్నారు

కేరళలో ప్రస్తుతం 80,21,400 మంది ఓటర్లు ఉన్నారనీ, వీరిలో 8719 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయబడ్డాయనీ ఆయన అన్నారు.

శ్రీ బాలకిషన్‌గుప్త నిరాహారదీక్ష విరమణ

భోపాల్, డిసెంబర్ 23

గత 14వ తేదీనుంచి నిరాహారదీక్ష సాగిస్తున్న కమ్యూనిస్టుపార్టీ జాతీయ మండలి సభ్యుడు శ్రీ బాలకిషన్‌గుప్త నిన్నరాత్రి ఉపవాసాలను విరమించారు.

కేరళ ఎన్నికలు

16 స్థానాలకు రివల్యూషనరీ సోషలిస్టుల పోటీ

స్విలన్, డిసెంబర్ 23

కేరళలో రాబోవు ఎన్నికలలో 16 స్థానాలకు పోటీ చెయ్యాలని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ నిశ్చయించింది. ప్రజాస్వామ్య పక్షాల కూటమితో జరిపిన సంప్రదింపులు ఫలించనందున స్వయంగా పోటీచేయడానికి ఈ పార్టీ నిశ్చయించింది. అభ్యర్థుల జాబితా 2 రోజులలో విడుదల చేయబడగలదని తెలుస్తున్నది.

నాయకత్వ సమస్య

40 మంది తెలంగాణా శాసనసభ్యుల అభిప్రాయం

హైదరాబాద్, డిసెంబర్ 23

తెలంగాణా ప్రాంతానికి చెందిన 40 మంది శాసనసభ్యులు నిన్నరాత్రి సమావేశం జరిపి కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వ సమస్యను పరిశీలించారు.

నూతన నాయకుడు అభ్యుదయ భావాలు కల్గి యోగ్యుడై ఉండాలని ఈ విషయంలో ప్రాంతీయ దృక్పథం అవలంబించటం తగదని అభిప్రాయపడినట్టు తెలుస్తున్నది.

ఈ విషయంలో సంతకాల సేకరణ లాటివి జరగరాదని కూడా వారు అభిప్రాయపడినట్టు తెలుస్తున్నది.

అడ్వొకేట్ల మెమొరాండం

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు బార్‌కు చెందిన 500 మంది అడ్వొకేట్‌లు ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి సమర్పించిన ఒక మెమొరాండంలో నూతన ముఖ్యమంత్రిగా ప్రస్తుత రెవెన్యూ మంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి కన్న తగిన వ్యక్తి మరొకడు దొరకరని వ్రాశారు. --ఎ. ఎన్. ఎస్.

శనివారంనాడు కూడా రెండు పూటలా పని

కేంద్ర కార్యాలయాల పని వేళలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23

వచ్చే జనవరి నెల 1 వ తేదీ నుంచి కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు శనివారంనాడు కూడా మామూలు రోజులలో మాదిరిగానే పూర్తి కాలం పని చేస్తాయి.

అయితే ప్రతి నెలాఖరులో వచ్చే శనివారంనాడుమట్టుకు సెలవుఉంటుంది

తోటి ఖైదీలను హత్యచేసిన ఖైదీ

అసెంబ్లీలో మంత్రి ప్రకటన

హైద్రాబాద్, డిసెంబర్ 23

రాజమండ్రి జైలులో యావజ్జీవ కారాగారవాసం అనుభవిస్తున్న ధర్మలింగం అనే ఖైదీ అదే జైలులోని మరి ముగ్గురు ఖైదీలను డిసెంబర్ 17 వ తేదీ తెల్లవారుజామున కత్తితో పొడిచాడనీ, వారిలో ఇద్దరు అప్పటికప్పుడు మరణించారనీ, ఒకడు తర్వాత ఆస్పత్రిలో మరణించాడని రాష్ట్ర అసెంబ్లీలో న్యాయ మంత్రి శ్రీ గ్రంధి వెంకట రెడ్డి నాయుడు నేడు చెప్పారు.

ఈ విషయాన్ని గురించి సమాచారాన్ని తెలుసుకోగోరుతూ ఒక సభ్యుడు ప్రవేశపెట్టిన తీర్మానానికి సమాధానమిస్తున్న మంత్రి వ్యక్తిగత ద్వేషం కారణంగా ధర్మలింగంకు, ఇతర ముగ్గురు ఖైదీలకు కొంతకాలంగా మాటలు లేవని అన్నారు. వీరంతా కూడా చిత్తూర్ జిల్లా తిరుత్తని తాలూకాకు చెందినవారు.

తమకు అందిన సమాచారాన్నిబట్టి పెంతులలో ఒకడు డిసెంబర్ 18వ తేదీ నాడు విడుదల కావలసిఉన్నట్టువాడుగా ఇంటికి వెళ్ళిన తర్వాత ధర్మలింగం పెంచగలనని బెదిరించినట్టు తెలుస్తున్నదని మంత్రి చెప్పారు.

ధర్మలింగం డిసెంబర్ 16వ తేదీ నాడు అదే జైలులో ఉన్న మరో ఖైదీ వద్ద నుంచి ఒక కత్తి సంపాదించాడనీ, డిసెంబర్ 17వ తేదీ తెల్లవారు జామున మృతులు ముగ్గురు నిద్రలోఉండగా ధర్మలింగం వారని కత్తితో పొడిచాడట. ఇంకా దర్యాప్తులు జరుగుతున్నాయట

సరిహద్దుల రక్షణకు సకల సన్నాహాలు

శాంతినికేతన్‌లో ప్రధాని నెహ్రూ ఉద్బోధ

శాంతినికేతన్, డిసెంబర్ 23

దేశ సరిహద్దులలో సంభవిస్తున్న నూతన పరిణామాలు, ప్రమాదాలను ఎదుర్కొనటానికిగాను భౌతికంగా, మానసికంగా సర్వసంసిద్ధులం కావటం అవసరమని ప్రధాని నెహ్రూ నేడు ఇక్కడ విజ్ఞప్తి చేశారు.

సరిహద్దులలో సంభవిస్తున్న పరిణామాలు, ప్రమాదాలు శాశ్వతాలకమైనవికావనీ, మనం సర్వసంసిద్ధులం కాకుండా, విశ్రాంతిగా కూర్చుంటే మనం సాధించ వలసినది సాధించలేమనీ ఆయన అన్నారు.

నేటి రాత్రి విశ్వభారతి విశ్వవిద్యాలయ ఉపాధ్యాయులు, వర్కర్లు 600 మంది పాల్గొన్న సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పైవిధంగా అన్నారు:

"కార్యకర్తలుగా సేవచేయటానికి మన విద్యార్థులు ముందుకు వస్తున్నట్టు గమనిస్తున్నాం సరిహద్దు వివాదంలో ఎందుకైనా సిద్ధపడగలమని రక్తాక్షరాలతో ప్రకటిస్తున్నారు. ప్రమాదాన్ని ఎదుర్కొనటానికి వారు ప్రకటిస్తున్న సంసిద్ధత హర్షణీయమే. అయితే ఆచరణ దృష్ట్యా దీనివల్ల ప్రయోజనం లేదు. వారందర్నీ సరిహద్దులకు పంపాలని నేనుఅనుకోలేను. విద్యార్థులు నిర్మాణాత్మకంగా ఏదైనా చేయటం అవసరం.

"దేశంలో మహత్తరమైన మార్పు జరుగుతున్నది. పెద్ద పెద్ద బాధ్యతలను స్వీకరించవలసిందిగా ప్రజలను కోరటం జరుగుతుంది అభివృద్ధి నెమ్మదిగా జరుగుతున్నట్టు అప్పుడప్పుడు అనిపిస్తుంది. అయినా అది విప్లవాత్మకం. గ్రామాలలో, పరిశ్రమలలో మనకు లక్షలాది నాయకులు అవసరం".

ప్రజలు తమ సంపాదనలో తృప్తి పడరాదనీ, దేశానికి వారివంతు త్యాగం చేయాలనీ ఆయన ఉద్బోధించారు.

అచంచలమైన ఆత్మ విశ్వాసంతో, భవిష్యత్తును గూర్చి ఆశాభావంతో ముందుకు సాగాలని ఆయన అన్నారు.

విశ్వ భారతి విశ్వ విద్యాలయ లక్ష్యం, మిగతా అన్ని విశ్వ విద్యాలయాల మాదిరిగా వేలాది పట్టభద్రులను ఉత్పత్తి చేయటం కాదనీ ఆయన అన్నారు.

విద్యార్థులకు, ఉపాధ్యాయులకు మధ్య సన్నిహిత సంబంధాలు అవసరమని ఆయన ఉద్బోధించారు.

చైనా ప్రధానికి నెహ్రూ లేఖ పూర్తి పాఠం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23

చైనా ప్రధాని లేఖకు భారత ప్రధాని వ్రాసిన లేఖ పూర్తి పాఠాన్ని ఈ దిగువ ప్రచురిస్తున్నాము.

ఈ లేఖలోని ప్రధానాంశాలనుప్రధాని పార్లమెంటు సభలో వెల్లడించారు.

"ప్రియమైన ప్రధానీ.

"డిసెంబర్ 17వ తేదీన మీరువ్రాసిన లేఖకు కృతజ్ఞత తెలియజేస్తున్నాను. ఈ లేఖ పాఠాన్ని పెకింగ్‌లోని మా రాయబారి గంతి ద్వారా ఇక్కడకు పంపించారు. నవంబర్ 16 న తేదీన నేను వ్రాసిన లేఖలోని చాలా సరళమైన ప్రతిపాదనలు కూడా మీరు అంగీకరించక పోవడం విచారకరం. సరిహద్దులలో ఘర్షణ ప్రమాదాన్ని నివారించే తక్షణమే ఉద్రిక్తతను తగ్గించడానికీ, సరిహద్దు సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికీ, అనువైన వాతావరణాన్ని సృష్టించడానికీ ఆ ప్రతిపాదనలు ఉద్దేశించబడ్డాయి.

"చరిత్ర, ఆచారం, సంధులు మొదలైన వాటివల్ల భారత దేశంలో అంతర్భాగంగా ఉన్న విస్తృతమైన భూభాగాలపై మీరు హక్కుకున్నదని మీ లేఖలో పేర్కొన్నారు. భారత దేశానికి చెందిన కొన్ని భూభాగాలలో మీ సైనికులు ఇటీవల జరిపిన దురాక్రమణను ఆధారం చేసుకొని ఆ భాగాలు

(మిగతా 4వ పేజీలో)

2 రూపాయలకు 100 ఏనుగులు!

మద్రాసు, డిసెంబర్ 22

స్వీడన్ ప్రధాని శ్రీ ఎర్లాండర్ ఇక్కడ 2 రూపాయలకు 100 ఏనుగులను ఖరీదు చేశారు.

నేటి సాయంకాలం విక్టోరియా సాంకేతిక సంస్థ విక్రయశాలను సందర్శించినప్పుడు శ్రీ ఎర్లాండర్ పై బేరం చేశారు. ఈ ఏనుగులన్నీ చిన్న దంతం ముక్కలతో చెక్కబడినవి. భూతద్దం సహాయం లేనిదే వాటిని సరిగా చూడ జాలం. అంత చిన్న సైజులో ఉన్నప్పటికీ వాటికి సర్వావయవాలు చక్కగా చెక్కబడి ఉన్నాయి. ఈ వంద ఏనుగులను ఒక గురివెంద గింజలో ఆయనకు ఇచ్చారు. శ్రీ ఎర్లాండర్ ఈ "ఏనుగుల" సౌందర్యాన్ని చూచి మురిసిపోయారు.

ఆయన ఇంకా మూడు కోతుల సెట్టును కూడా కొన్నారు.

అసెంబ్లీ ఉపఎన్నికలో శ్రీ పి. వి. జి. రాజు పోటీ

("ఆంధ్ర జనత" విలేఖరి)

హైద్రాబాద్, డిసెంబర్ 23

భీమునిపట్నం నియోజక వర్గం నుంచి ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీకి జరగనున్న ఉపఎన్నికలో శ్రీ పి. వి. జి. రాజు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.

శ్రీ జగన్నాథ రాజు మృతి కారణంగా ఈ ఉప ఎన్నిక అవసరమైంది.

శ్రీ పి. వి. జి. రాజు ప్రస్తుతం లోక్‌సభలో సభ్యులుగా ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికైన తర్వాత ఆయన లోక్ సభ సభ్యత్వానికి రాజీనామా ఇస్తారు.

శ్రీ రాజు మొదట్లో అసెంబ్లీ సభ్యులే. కాని 1957 ఎన్నికలలో లోక్‌సభకు ఎన్నికై అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు

భీమునిపట్నం నియోజక వర్గం నుంచి ఆయన ఏకగ్రీవంగా ఎన్నుకోబడటం సంభవం.

తృతీయ ప్రణాళికలో రెండు అణుశక్తి కేంద్రాలు స్థాపన

త్రివేంద్రం, డిసెంబర్ 23

తృతీయ ప్రణాళికా కాలంలో భారత ప్రభుత్వం రెండు అణుశక్తి కేంద్రాలను స్థాపించ తలపెట్టినదని భారత వైజ్ఞానిక, పారిశ్రామిక మండలి డైరెక్టర్ జనరల్ ప్రొఫెసర్ ఎం. ఎస్ థాకర్ నేడిక్కడ అన్నారు.

బౌద్ధ ధర్మ గోష్ఠి

కలకత్తా, డిసెంబర్ 23

సాంచీలో జనవరి 7 వ తేదీ నుంచి మూడు రోజుల పాటు బౌద్ధ ధర్మ గోష్ఠిని ఏర్పాటు చేయాలని భారత బౌద్ధ సంఘం నేడు నిర్ణయించినది.

సైనిక చర్యలకు వ్యవధి అవసరం

పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 23

సైనిక చర్యలను తీసుకొనటానికి తగిన వ్యవధి అవసరమనీ, సైన్యానికి ఉత్తర్వులివ్వడానికి తాను వెనుకాడుతున్నట్లు కొంత మంది భావిస్తున్నారనీ, కేవలం ఉత్తర్వులవల్ల పనులు జరగవనీ ప్రధాని నెహ్రూ పార్లమెంట్ శీతాకాలపు సమావేశాల సమాప్తి సందర్భంలో నిన్న రాత్రి జరిగిన పార్లమెంటరీ పార్టీ సమావేశంలో స్పష్టీకరించినట్లు తెలుస్తున్నది.

ఉత్తరసరిహద్దు ప్రాంతాలు ప్రస్తుతం తెలుస్తున్నది చుంచుతో [illegible] కట్టుకుపోయాయనీ, ఈ పరిస్థితిలో ఇండియాకు కాని, చైనాకు వారుతయారుచేసి శ్రీ యస్. యన్ కాని ఎటువంటి సైనిక చర్యలను తీసుకోవటం ప్రకటించిన ఒక పత్రం విషయం కొనడం సాధ్యం కాదనితాను భావిస్తున్నట్లు అత్యంతరాన్ని తెలుపుతూ తిరస్కరిస్తానని కూడా ప్రధాని వివరించినట్లు!

(మిగతా 4వ పేజీలో)

గొప్ప తగ్గింపు ధరల అమ్మకం
31-12-1959 వరకు మాత్రమే
గడువు సమీపించుచున్నది, త్వరపడి కావలసిన సమయము ఖరీదు చేసి లాభం పొందండి.
తగ్గింపు నూటికి 6 1/4 మొదలు 37 1/2 వరకు
అన్ని రకముల కంచి, బనారసు, బెంగుళూరు, మైసూరు పట్టు చీరలపైన
బి. వెంకయ్య
(B. VENKIAH)
కింగ్స్‌వే, సికింద్రాబాద్. ఫోన్: 6648
[Lakshmi & Co]

వికారినామ సంవత్సరం

గురువారం, డిసెంబర్ 24, 1959
మార్గశిర బహుళ నవమి
నవమి మ॥ 2-7
హస్త ఉ॥ 8-57
వర్జ్యం సా॥ 4-38 మొ॥ 6-11 కు

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబరు : 4950

గురువారం, డిసెంబర్ 24, 1959

శిఖరాగ్ర సమావేశం

వచ్చే ఏప్రిల్ 27వ తేదీ నాడు పారిస్‌లో శిఖరాగ్ర సమావేశం జరపాలని ప్రతిపాదిస్తూ పశ్చిమ రాజ్యత్రయం రష్యాకు లేఖలు పంపినవి. ఈ ప్రతిపాదనకు రష్యా సుముఖంగా ఉన్నట్టు మాస్కో రేడియో ప్రకటించటం కూడా జరిగినది.

దీనినిబట్టి చూస్తే అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించటానికి, చిరకాలంగా ప్రపంచ దేశాలు కాంక్షిస్తున్న సంపూర్ణ నిరాయుధీకరణను సాధించటానికి ఇప్పుడు చిత్తశుద్ధితో కృషి ప్రారంభమైనదనటానికి అవకాశం ఏర్పడినది.

ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం ప్రాక్పశ్చిమ కూటాల మధ్య ఉద్రిక్తతకు కారణభూతమైనది జర్మనీ సమస్యే. స్థూలంగా చూచినప్పుడు జర్మనీ సమస్య కేవలం ప్రాంతీయ సమస్యే అని అనిపించినప్పటికీ అది ప్రాక్పశ్చిమ కూటాల మధ్య ఆయుధ పోటీకి దారి తీసి ఉభయ కూటాలు అనేక సైనిక సంధులు కుదుర్చుకోటానికి, యూరప్ అంతటా సైనిక స్థావరాలు, ఉపణి కేంద్రాలు స్థాపించటానికి దారి తీసింది. ఈవిధంగా ప్రపంచ ఉద్రిక్తతను పెచ్చింపజేసినది ఈ సమస్యే.

ఈ సమస్య పట్ల పశ్చిమ రాజ్యాలకు, రష్యాకు ఉన్న అభిప్రాయాలు పరస్పర విరుద్ధంగా ఉన్నాయి. బెర్లిన్ సమస్యను జర్మనీ సమస్యతో కలపి పరిశీలించాలే కాని విడిగా పరిశీలించడానికి అవకాశం లేదని పశ్చిమ రాజ్యాలు అభిప్రాయపడుతూ వచ్చాయి. దేనికదే విడిగా పరిశీలించి పరిష్కరించుకోవాలని రష్యా అభిప్రాయం. ఈ విధంగా ఒకరి దృక్పథం మరొకరికి నచ్చక ఈ సమస్య ఎటూ తేలకుండా ఉండిపోయింది.

గత ఆగస్టులో జెనీవాలో జరిగిన విదేశాంగ మంత్రుల సమావేశంలో ఈ సమస్య పరిష్కారానికి తొలిసారిగా గట్టి ప్రయత్నం జరిగింది. ఆ చర్చల ఫలితంగా పశ్చిమ రాజ్యాలు బెర్లిన్‌లో తమ సేనలను తగ్గించటానికి, అణ్వాయుధాలను ఉంచకుండా ఉండటానికి పశ్చిమ రాజ్యాలు అంగీకరించినవి. అలాగే తమ తమ ప్రచార యంత్రాంగాన్ని తగ్గించివేయటానికి కూడా ఉభయ పక్షాలు అంగీకరించినవి. కాని జర్మనీ పునరేకీకరణ సమస్యను ఎలా పరిశీలించాలనే విషయంపై ఏకాభిప్రాయం కుదరలేదు.

ఈ విషయంపై తూర్పు, పశ్చిమ జర్మనీలకు చెందిన ప్రతినిధులు సమాన సంఖ్యలో పాల్గొని చర్చలు జరపాలని కృశ్చేవ్ వాదం. కాని, తూర్పు జర్మనీ స్వతంత్ర ప్రతిపత్తిని పశ్చిమ రాజ్యాలవారు గుర్తించటానికే నిరాకరించారు. ఈ విషయంలో పశ్చిమ జర్మనీ ఛాన్సెలర్ డాక్టర్ అడెనోవర్ మొండి పట్టుదల వహించి ఉన్నారు. ఆయన వైఖరి కారణంగానే జర్మనీ సమస్యను, బెర్లిన్ సమస్యను విడివిడిగా పరిశీలించటానికి, జర్మనీ పునరేకీకరణ సమస్యతో సంబంధం లేకుండా బెర్లిన్ విషయమై ఒక తాత్కాలిక ఒడంబడిక కుదుర్చుకోటానికి అంగీకారాన్ని ప్రకటించిన పశ్చిమ రాజ్యాలవారు ఇటీవలి పారిస్ సమావేశం అనంతరం మళ్లీ మొదటికి వచ్చారు. బెర్లిన్ సమస్యను జర్మనీ పునరేకీకరణసమస్యతో కలిపి పరిశీలించాలని పారిస్ సమావేశం అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో అభిప్రాయపడ్డారు. పశ్చిమ రాజ్యాల వారు బెర్లిన్‌లో ప్రస్తుత అసాధారణ పరిస్థితిని కొనసాగించటానికి ప్రయత్నిస్తున్నారని వారిపై రష్యా అప్పుడే విమర్శలు కూడా చేసినది.

ప్రాక్పశ్చిమ కూటాల మధ్య ఉద్రిక్తతకు మూల కారణం జర్మనీ సమస్యే గనక, ఆ జర్మనీ సమస్యను గురించి పారిస్ సమావేశం చేసిన ప్రకటన అంతగా ప్రోత్సాహకరంగా కన్పించటంలేదు గనక ఏప్రిల్ శిఖరాగ్ర సమావేశంపట్ల మనం అంత గొప్ప ఆశలు పెట్టుకోవటానికి అవకాశాలు లేవు.

కాని ఏప్రిల్ సమావేశానంతరం అలాటివే వరుసగా మరికొన్ని సమావేశాలు జరపాలని కూడా సూచన చేయటం జరిగినది. దీని దృష్ట్యా ఒక శిఖరాగ్ర సమావేశంలోనే సమస్యలన్నీ పరిష్కారం కాకపోయినప్పటికీ ఈ సమస్యలను, కొత్తగా ఉద్భవించే సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి అంతర్జాతీయ ఉద్రిక్తతను తగ్గించటానికి ఈ శిఖరాగ్ర సమావేశ పరంపర తోడ్పడగలదని ఊహించవచ్చు.

వేతనాల సంఘ సిఫార్సుల పట్ల నిరసన

దేశ వ్యాప్తంగా కేంద్ర ఉద్యోగుల ప్రదర్శనలు

కలకత్తా, డిసెంబర్ 22

కేంద్ర వేతనాల కమిషన్ సిఫార్సుల ఫలితంగా ఉద్భవించిన సమస్యలను పరిష్కరించటానికి ఉద్యోగుల ప్రభుత్వ ప్రతినిధుల సంయుక్త సమావేశం ఒకటి ఏర్పరచాలని ప్రధాని నెహ్రూను కోరుతూ ఈ రోజున ఇక్కడ పెల్లింగ్టన్ స్క్వేర్‌లో జరిగిన కేంద్ర ఉద్యోగుల సభ తీర్మానించినది. వేతనాల కమిషన్ సిఫార్సులు తీవ్రంగా అసంతృప్తికరంగా ఉన్నాయని సమావేశం ప్రకటించినది.

మద్రాస్ : మద్రాస్‌లో కేంద్ర ప్రభుత్వోద్యోగులు వేతనాల కమిషన్ సిఫార్సుల పట్ల నిరసనగా ఒక ఊరేగింపు తీశారు. ఊరేగింపు అనంతరం సభ జరిగినది. ఉద్యోగులందరి సిఫార్సుల పట్ల ఆక్షేపణలు తెల్పుతున్న బ్యాడ్జీలు ధరించారు.

నాగపూర్ : నాగపూర్‌లోని కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఒక ఊరేగింపు జరిపి వేతనాల కమిషన్ సిఫార్సుల పట్ల తమ అసంతృప్తిని ప్రకటించారు.

బొంబాయి: బొంబాయిలో కేంద్ర ప్రభుత్వోద్యోగులు నేడు "నిరసన దినం" జరిపారు. ఉద్యోగులు ఊరేగింపుగా వీధుల గుండా నినాదాలు చేస్తూ వెళ్ళి దౌపాటి వద్ద సభ జరిపారు.

సైన్స్‌టీచర్ల మహాసభ

జబల్పూర్, డిసెంబర్ 22

అఖిల భారత సైన్స్‌టీచర్ల నాల్గవ మహాసభ డిసెంబర్ 26,27 తేదీలలో పంజాబ్ యూనివర్శిటీ వైస్ ఛాన్సెలర్ అధ్యక్షతన ఇక్కడ జరుగుతుంది.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు :

టోలుగేట్ పన్ను-నర్సింగ్ విద్యార్థినులకు స్కాలర్‌షిప్పులు కుటుంబ నియంత్రణ

హైదరాబాద్, డిసెంబర్ 23

రాష్ట్ర మంతటా టోలుగేటు పన్ను పద్ధతిని ఒకే విధంగా క్రమబద్ధం చేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు స్థానిక స్వపరిపాలనామాత్యులు శ్రీ సంజీవయ్య అసెంబ్లీలో తెల్పారు.

శ్రీ పి. వి. రాజేశ్వరరావు ప్రశ్నకు సమాధానం చెబుతూ, తెలంగాణా మున్సిపాలిటీలలో మోటారు కార్లపై మాత్రం టోల్‌గేట్ పన్ను రద్దుచేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు గూడా మంత్రిసంజీవయ్య వెల్లడించారు

కుటుంబ నియంత్రణ కేంద్రాలు

రెండవ పంచవర్ష ప్రణాళిక కాలంలో ఇంతవరకు 76 గ్రామీణ కుటుంబ నియంత్రణ కేంద్రాలు, 35 బస్తీకుటుంబ నియంత్రణ కేంద్రాలు ఆంధ్రప్రదేశ్‌లో నెలకొల్పబడినట్లు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి తెల్పారు.

వీటిలో 30 గ్రామీణ కేంద్రాలు, 12 బస్తీ కేంద్రాలు తెలంగాణాలో ఉన్నట్లు గూడా శ్రీ బసవ మానయ్య ప్రశ్నకు జవాబుగా చెప్పారు

నర్సుల స్కాలర్‌షిప్పులు

1957 ఏప్రిల్ ఒకటవ తేదీ నుంచి లెక్కకట్టి, నర్సుల ట్రెయినింగ్ పొందుతున్న వారికి మొదటి రెండు సంవత్సరాల శిక్షణ కాలంలో నెలకు రూ.78-50 రూపాయలు, మూడవ సంవత్సరం శిక్షణ కాలంలో రూ. 78-50 లు. నాల్గవ సంవత్సరం విద్యార్థినులకు రూ. 78-50 లు విద్యార్థి ఉపకార వేతనం యిస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

భద్రాచలం సబ్ కలెక్టర్‌కు న్యాయ సహాయం

అసెంబ్లీ సభ్యురాలు శ్రీమతి వాణీ రమణారావు హక్కులకు భంగం కలిగించాడనే ఆరోపణలో అసెంబ్లీ హక్కుల కమిటీ ముందు ముద్దాయిగా వున్న భద్రాచలం సబ్ కలెక్టర్‌కు ప్రివిలేజ్ కమిటీ విచారణలకు హాజరౌతున్నందుకు బత్తా యిస్తున్నట్లును, ఆయనకు ఉచిత న్యాయ వాది సౌకర్యం కల్పించినట్లు ముఖ్యమంత్రి శ్రీ రాజేశ్వరరావు ప్రశ్నకు సమాధానం చెప్పారు.

కావాలని కోరుకుంటే ఉచిత న్యాయ వాద సౌకర్యం ఫిర్యాదియైన శ్రీమతి వాణీ రమణారావుకు కూడా యివ్వబడుతుందన్నారు.

హైద్రాబాద్ పారిశ్రామిక ట్రిబ్యునల్

హైద్రాబాద్ పారిశ్రామికవివాదాల ట్రిబ్యునల్ ఛైయిర్మన్ రిటైర్డులు కారుమారు చేశాడనే ఆరోపణ నిరూపణ కాలేదని శ్రీ రామమూర్తి ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబు చెప్పారు.

ఆ ట్రిబ్యునల్ ఛైయిర్మన్ పదవీకాలం 1960 నవంబర్ 20 వరకు ఉంటుందనీ, చట్టం ప్రకారం ఆ పదవికి వారు అన్ని విధాలా అర్హులేనని ముఖ్యమంత్రి అన్నారు.

శిస్తు అపహరణ

రెండు సంవత్సరాలలో (1957, 1958) నెల్లూరు జిల్లాలో ప్రభుత్వం శిస్తు డబ్బుమ దుర్వినియోగం చేసిన గ్రామాధికారులు 108 మందిని, వీరిలో కొందరిని శాశ్వతికంగా సస్పెండు చేయడం, మరికొందరిని ఉద్యోగంలో నించి తొలగించడం జరిగిందని రెవెన్యూ మంత్రి తెల్పారు.

ట్రాక్టర్లకు తక్కావీ రుణం

గత ఆర్థిక సంవత్సరంలో ట్రాక్టర్లు కొనుక్కొనేందుకు తెలంగాణాలో 74 వేలు, ఈ ఆర్థిక సంవత్సరంలో 28, 200 రూపాయల తక్కావీ రుణం యిచ్చినట్లు బాగా రెడ్డి ప్రశ్నకు వ్యవసాయ మంత్రి తిమ్మారెడ్డి జవాబు చెప్పారు.

హరిజన క్రైస్తవులు

హరిజనులకు ట్రెయినింగ్ స్కూల్సులో కేటాయించ బడిన స్థానాలలో నుంచి 10 శాతం హరిజన క్రైస్తవులకు కేటాయించబడినట్లు విద్యా మంత్రి తెల్పారు.

సహకార సేద్యం సేవా సహకార సంఘాలు

సహకార వ్యవసాయ విధానాన్ని ప్రోత్సహించే విషయకంగా కేంద్రప్రభుత్వంనుండి రాష్ట్రప్రభుత్వానికి ఏలాంటి ఆదేశాలు గాని, సూచనలు గాని రాలేదని సహకార మంత్రి తెల్పారు. సహకార సంఘాల రిజిస్ట్రారు తయారు చేసిన సేవా సహకార సంఘాల నమూనా నిబంధనావళి ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదనీ, 1961 మార్చి ఆఖరు నాటికి ఇపుడు వున్న గ్రామ పరపతి సంఘాలన్నింటిని సేవా సహకార సంఘాలుగా మార్చ నున్నట్లు మంత్రి గారు చెప్పారు.

భవన నిర్మాణ సమస్యలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 22

భవన నిర్మాణానికి సంబంధించిన సమస్యల విషయంలో భారత దేశంలోని వివిధ సంస్థలలోనూ, ప్రయోగ కేంద్రాలలోనూ జరుగుతున్న పరిశోధనల వివరాలు రూర్కీలోని కేంద్ర భవన నిర్మాణ పరిశోధనా సంస్థ ప్రచురించిన సమాచార గ్రంథంలో పొందుపరచబడ్డాయి. పై పరిశోధనా సంస్థలో 1960 ఏప్రిల్‌లో జరుగనున్న భవన నిర్మాణ వ్యవహారాల పరిశోధనల సమావేశం సందర్భంలో ఆ గ్రంథం తయారు చేయబడింది. ప్రతులు కావలసినవారు పై సంస్థకు వ్రాసి పొందవచ్చును.

కార్మిక సమాచార దర్శిని

న్యూఢిల్లీ, డిసెంబర్ 20

భారత కార్మిక సమాచార దర్శిని 1957 వ సంవత్సరపు సంపుటం విడుదలయింది. అందులో కార్మిక వ్యవహారాలకు సంబంధించిన వాస్తవిక సమాచారం, గణాంక వివరాలతో సహా పొందుపరచబడింది. ఈ దర్శిని ప్రచురణ ప్రారంభమై యీ సంపుటితో 11 ఏళ్ళు పూర్తయాయి. ఇతర దేశాలలో ప్రచురణయ్యే యిట్టి దర్శినులతో దీనిని దీటుగా తయారు చేయడానికి, జనవరి నుంచి డిసెంబర్ వరకూ గల సమాచారాన్ని అందులో చేర్చడానికి యిప్పుడు తలపెట్టారు. ఆ నిర్ణయం మేరకు ప్రస్తుతం వెలువడిన దానిలో 1956 అక్టోబర్ నుంచి డిసెంబర్ వరకూ, 1957 జనవరి నుంచి డిసెంబర్ వరకూ గల పూర్తి సమాచారం పొందుపరచబడింది. ఉద్యోగ నదుపాయాలు, వేతనాలు, జీవనస్థాయి, పారిశ్రామిక సంబంధాలు, కార్మిక సంక్షేమం, పారిశ్రామిక గృహ నిర్మాణ పథకాలు, కార్మిక వ్యవహారాల నిర్వహణ, ప్రపంచ కార్మిక సంస్థ కలాపాలు అనే అధ్యాయాలున్నాయి ఈ దర్శినిలో.

సిరిసిల్లలో కాళిదాసు జయంతి

శ్రీ విశ్వనాథ ప్రసంగం

సిరిసిల్ల, డిసెంబర్ 18

కాళిదాసు జయంతి సందర్భములో నిన్న సాహిత్య సమావేశము జరిగింది సభకు శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ఆహ్వానింపబడినారు. స్థానిక తహసీల్దారు శ్రీ ఎ. వి. నర్సారెడ్డి సభకు అధ్యక్షత వహించారు. మొట్టమొదట్లో భోగరాజు పట్టాభి సీతారామయ్యగారి మరణంపట్ల సంతాప సూచకంగా సభలో ఒక నిమిషం పాటు మౌనం పాటించబడింది. శ్రీ ధూళిపాళ శ్రీరామమూర్తి ప్రసంగించిన పిమ్మట శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు ప్రసంగిస్తూ కాళిదాసు పరమేశ్వరాంశమని, అతని కవితారీతులు సర్వసాహిత్య వేత్తలకు మార్గదర్శకములని చెప్పారు. "పసిపాపకు రోదన స్ఫురణవలె మహర్షులైనవారికి కవితాత్మ, కవితా స్ఫురణ పుట్టుకతోనే పెంపొందుతాయి. అట్టి శక్తి తల్లిభాషయైన సంస్కృత భాషకే ఉన్నది. ఆంగ్ల భాషకుగాని, మరి యే ఇతర భాషలకు గాని అంతటి పరిపక్వత లేదన్నారు అనంతరం శ్రీ కవిసామ్రాట్ తమ "కిన్నెరసాని పాట" లు చదివి వినిపించారు. పిమ్మట శ్రీ సి. హెచ్. రాజలింగం పార్టీచే "గొల్లకథ" ప్రదర్శింపబడింది.

నేపాల్ రాజు అమెరికా పర్యటన కార్యక్రమంమార్పు

పారిస్, డిసెంబర్ 22

నేపాల్ రాజు అమెరికా పర్యటన కార్యక్రమాన్ని మార్చే విషయమై ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నట్టు నేడిక్కడ తెలిసినది.

వెనుకటి కార్యక్రమం ప్రకారం నేపాల్ రాజు ఏప్రిల్ 27 వ తేదీన వాషింగ్టన్ చేరవలసి ఉన్నది. అయితే శిఖరాగ్ర సమావేశానికి ఏప్రిల్ 27 వ తేదీ నిర్ణయించటం వల్ల ఆయన కార్యక్రమాన్ని మార్చే ప్రయత్నం జరుగుతున్నది.

సంపాదక లేఖలు

ప్రభుత్వ సెలవులు

ఆర్యా, వచ్చే సంవత్సరం ప్రభుత్వ సెలవు దినముల జాబితాలో నించి శివరాత్రి, రాకీపున్నమి, బక్రీద్, శ్రీరామనవమి సెలవులను రాష్ట్ర ప్రభుత్వం తగ్గించి వేయడం అత్యంత శోచనీయం. హిందువులకు శ్రీరామనవమి, శివరాత్రి రెండూ ప్రధానమైన పండుగలలో ముఖ్యమైనవి. అటువంటి ముఖ్యమైన పర్వదినాలకు సెలవుయివ్వకపోవటం, తరతరాలుగా యిస్తున్న సెలవులను తగ్గించడం సమంజసముగా లేదు.

ఇదేవిధంగా ముస్లిములకు సంబంధించిన బక్రీదు, హిందూ ముస్లిం ఐక్యతకు చిహ్నంగా జరుపుకునే రాకీపున్నమి పండుగ సెలవులను తగ్గించడం ఏమాత్రము సబబుగా లేదు

హిందువుల పండుగలలో మహార్నవమికి ముందు రోజు దుర్గాష్టమి కూడా ఒక గొప్పపర్వదినం. ఇదేవిధంగా దీపావళి క్రితం రోజు నరక చతుర్దశి, దీపావళి మరుసటి రోజు గోవర్ధన దినము ఇవన్నీ తెలంగాణాలో చాలా శ్రద్ధాభక్తులతో జరుపుకొనే పండుగలు ఈ పండుగలకు సెలవులు యివ్వాలని అంతా కోరుకుంటూండగా, ఈ పండుగలకు సెలవు లివ్వకపోగా, మామూలుగా యిస్తున్న సెలవుల నేతగ్గించివేయడం శోచనీయం. కావున ప్రభుత్వం యీ విషయాన్ని పునఃపరిశీలించి, హిందువులకు, ముస్లింలకు ప్రధానమైన పర్వదినాలుగా పరిగణింపబడే పై పండుగ దినాలకు సెలవులు ప్రకటించాలని కోరుతున్నాను.

సెలవులు తగ్గించడం ద్వారా కార్యాలయాలు పని చేసే రోజుల సంఖ్యను పెంచి, తద్వారా [illegible] పని జరిగేట్లు చూడాలని ప్రభుత్వం కోరుకుంటుండ వచ్చును. అట్లని మత విషయకంగా ప్రధానమైన పర్వదినాల నాడు సెలవులు నిరాకరించడం సమంజసం కాజాలదు. సంవత్సరం మొత్తం మీద ఒక్క వారం రోజులు అనవసరంగా సెలవులు యిస్తున్నంత మాత్రాన పని కుంటు పడబోదు. కేవలం పని చేసే రోజులు పెంచినందు వల్ల గాక పని చేయించుకొనే తీరుపై జరిగే పని, దాని ఫలితము ఆధారపడి ఉంటుంది కావున ప్రభుత్వం యీ విషయాన్ని తీవ్రంగా తిరిగి ఆలోచించి తమ నిర్ణయాన్ని మార్చుకుంటూ ప్రకటన చేయాలని కోరుతున్నాను.

స్వయంత్రనాథ్

* * *

రాజకీయ బాధితుల బిడ్డలకు ఉచిత విద్యాసౌకర్యాలు

ఆర్యా, రాజకీయ బాధితుల బిడ్డలకు ఉచిత విద్యా సౌకర్యము కలిగిస్తూ ఆరు నెలల క్రితం ప్రభుత్వం ఉత్తర్వు చేసియున్నను యింత వరకు నూటికి అయిదుగురికి గూడా ఆ సహాయము లభించ లేదు.

ప్రభుత్వము గి నెలల క్రితము ప్యాసు చేసిన ఆర్డర్లు యింత జాప్యంగా అమలు జరుగుటకు కారణ మేమో తెలుసుకొని, యింతట నైనా ఆ ఉత్తర్వులెల్లడా వెంటనే అమలు జరుగుటకు అవసర చర్యలు తీసుకొని, ప్రభుత్వ సహాయము రాజకీయ బాధితుల బిడ్డలకు తక్షణమే అందునట్లు విద్యామంత్రి చూడవలెనని కోరుతున్నాను

కారంచేటి విశ్వనాథం

* * *

చిన్నలోకట ప్రజల ఇక్కట్లు

ఆర్యా, బోయిన్‌పల్లి కంటోన్మెంటు ఏరియాలో చేరివున్న చిన లోకట గ్రామంలో ఎక్కువగా హరిజనులు ఉన్నారు దేవాలయం వెనక వైపున మంచి నీటి కుళాయి - మర్చారే గానీ, ఆ కుళాయిదగ్గర పడే నీరు పారేయ్యేందుకు కాల్వలేని కారణాన, ఆవిగంతా చుట్టు ప్రక్కల ఉన్న ఇండ్లను చుట్టివేసి అనారోగ్య పరిస్థితులకు కారణ మౌతున్నది.

అన్ని ఇళ్ళకు అందు బాటులో వుండాలనే ఉద్దేశ్యంతో వూరు మధ్యలో మరుగుదొడ్లు నిర్మించారేగాని మరుగు కుండ్లు పగిలి, దుర్గంధం వేయనమే గాక, నానా గలీజు అవుతూ ఇండ్ల మీదకు వచ్చి పడుతున్నది.

ఇండ్ల మధ్య నున్న యీ మరుగు దొడ్లను ఊరు బయటకు మార్చించి, డ్రెయినేజి సౌకర్యం ఏర్పరిస్తే మా పేద ప్రజల ఆరోగ్యమును కాపాడినవారౌతారు. కంటోన్మెంటు అధికారులు మా కష్టాలు ఆలించి, మంచి నీటి పంపు, మరుగు దొడ్ల విషయంలో గలీజు లేకుండా చూడ ప్రార్థన.

బోయిన్‌పల్లి జి. పి. యం స్వామి

వ్యవసాయ ప్రదర్శన సందర్భంగా ప్రత్యేక తపాలా బిళ్ళ

న్యూఢిల్లీ, డిసెంబర్ 20

ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనోత్సవాన్ని పురస్కరించుకుని తంతి తపాలా శాఖ వారు డిసెంబర్ 30 న 15 నయాపైసల ప్రత్యేక తపాలా బిళ్ళలను జారీ చేస్తారు.

జంట నగరాలలో ఆహార పదార్థాల బ్లాక్‌మార్కెట్

150 మంది గోధుమ పర్మిట్లు రద్దు

హైద్రాబాద్, డిసెంబర్ 23

జంట నగరాలలో సుమారు 150 మంది వర్తకుల గోధుమ వ్యాపార పర్మిట్లను సివిల్ సప్లయి డిపార్టుమెంటు వారు రద్దు చేశారు. ఆహార పదార్థాల పంపిణీలో వీరు అవకతవకలు, బ్లాక్‌మార్కెట్ వ్యాపారం కారణాన యీ పర్మిట్లు రద్దు చేయబడినాయి.

ఈ విషయాన్ని నేడు అధికార ప్రతినిధి వెల్లడించారు. సివిల్ సప్లయి శాఖకు చెందిన అధికారులు జంట నగరాలలోని చవుక ధర దుకాణాల తనిఖీ ప్రారంభించారనీ, ఇంత వరకు దొంగ పర్మిట్ల మీద ఆహార పదార్థాలు సంపాదించుకున్న సందర్భాలు కొన్ని బయటపడ్డాయనీ, ఆహార పదార్థాల పంపిణీకి సంబంధించిన లెక్కలు సక్రమంగా వుంచని కేసులు కూడా బైటకొచ్చాయనీ ఆ ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

కార్పొరేషన్ చవుక దుకాణాలకు వారానికి ఒక్కొక్క దుకాణానికి రెండు టన్నులు గోధుమలు సప్లయి చేస్తున్నట్లు ప్రభుత్వ ప్రతినిధి అన్నారు కార్పొరేషన్ దుకాణాలకు సరిగా కోటాలు యివ్వడం లేదనీ అధికార రీత్యా ప్రభుత్వానికి యెలాంటి ఆరోపణాయిన వరకు రాలేదని కూడా ప్రభుత్వ ప్రతినిధి తెల్పారు. ప్రయివేటు వ్యాపారస్తుల కివ్వబడుతున్న గోధుమలో చాలా వరకు బ్లాక్‌మార్కెట్‌లోకి వెళ్తున్నట్లు ఆరోపణలు వస్తూండడం తత్పర్యవసానంగా విచారణ జరుగుతున్నది. తొలి దశగా 150 మంది పర్మిట్లు రద్దు చేశారు.

దేశంలో పెట్రోల్ గనుల అన్వేషణ

లోక్‌సభలో ప్రభుత్వ విధానం వివరణ

న్యూఢిల్లీ డిసెంబర్ 22

దేశంలో నూనె గనుల పరిశోధనకు విదేశ సంస్థల సహాయం చేయగలిస్తే ప్రభుత్వం హర్షిస్తుందనీ, అయితే ఈ విషయంలో నూనె, సహజ వాయువు కమిషన్ ఇక ముందు కూడా ప్రముఖ పాత్ర వహించాలని ప్రభుత్వ సంకల్పమని కేంద్ర గనుల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడు లోక్‌సభలో అన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ టి. సి. మీనన్ సవరణ తీర్మానంపై చర్చకు సమాధానమిచ్చిన సందర్భంలో ఆయన పై విధంగా అన్నారు.

తీర్మానానికి అనుకూలంగా 29 ఓట్లు, ప్రతికూలంగా 169 ఓట్లు వచ్చాయి.

1960 లో హైకోర్టు సెలవులు

హైద్రాబాద్, డిసెంబర్ 23

1960 లో హైకోర్టుకు ఈ దిగువ సెలవులు ఉంటాయని రిజిస్ట్రార్ ప్రకటించారు:

ఏప్రిల్ 25 నుంచి జూన్ 10వ తేదీ వరకు (రెండు రోజులు కలుపుకొని వేసవి సెలవులు)

సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు (రెండు రోజులు కలుపుకొని) మైకేల్ మాస్ సెలవులు.

డిసెంబర్ 26 నుంచి 31 వరకు (రెండు రోజులు కలుపుకొని) క్రిస్మస్ సెలవులు

ఇంకా ఆదివారాలు, మూడవ శనివారాలు కాక ఈ దిగువ సెలవులు ఉంటాయి:

జనవరి: గణతంత్ర సంవత్సరాది (1), భోగి (14), సంక్రాంతి (15), రిపబ్లిక్ దినం (26).

మార్చి: ఉగాది (28), గుంజాన్ (29)

జూన్: బక్రీద్ (8)

ఆగస్టు: స్వాతంత్ర్య దినం (15) వినాయక చవితి (26)

సెప్టెంబర్: మహార్నవమి (29) విజయదశమి (30)

అక్టోబర్ దీపావళి (20)

జనవరి 30, ఏప్రిల్ 2, ఆగస్టు 27 తేదీల నాడు వచ్చే శనివారాలలో కోర్టు పని చేస్తుంది. (పైన బ్రాకెట్లలో ఇచ్చిన సంఖ్యలు ఆయా నెలలలో తేదీలు)

భారత - అమెరికా పార్లమెంటరీ కమిటీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 22

కొంతమంది పార్లమెంటు సభ్యులు కలసి కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అధ్యక్షతన భారత-అమెరికా పార్లమెంటరీ కమిటీ ఒకటి ఏర్పరచుకొన్నారు.

మిర్యాలగూడెం, డిసెంబర్ 22

మిర్యాలగూడెం తాలూకా నాయీ బ్రాహ్మణ సంఘానికి శ్రీ దేవలపల్లి పుల్లయ్య అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.

శాంతినికేతన్‌కు ప్రధాని ఆగమనం

విమానాశ్రయంలో ఘన స్వాగతం

శాంతినికేతన్, డిసెంబర్ 22

రేపు జరిగే విశ్వభారతి స్నాతక సభలో ఉపన్యసించే నిమిత్తం ప్రధాని నెహ్రూ నేటి ఉదయం ఢిల్లీనుంచి విమానంలో ఇక్కడకు వచ్చారు.

ఇచ్చటికి 32 మైళ్ళలో ఉన్న పానఘడ్ విమానాశ్రయంలో ఆయనకు విశ్వభారతి ఉపాచార్యులు శ్రీ యస్. ఆర్. దాస్ ప్రభృతులు స్వాగతం ఇచ్చారు విమానాశ్రయం నుంచి ఆయన శాంతినికేతన్‌కు పోతుండగా దారి పొడుగునా గ్రామస్థులు జయజయ ధ్వానాలతో ఆయనకు స్వాగతం ఇచ్చారు.

2 1/2 గంటల విశ్రాంతి అనంతరం ఆయన విశ్వభారతి వార్షికసభకు అధ్యక్షత వహించారు. 3 రోజుల పాటు జరిగే విశ్వ భారతి వార్షికోత్సవాలు నేటి నుంచి ప్రారంభమైనాయి. నేటి ఉదయం జరిగిన ప్రార్థన సభలో గురుదేవుల రచనల నుంచి, మహర్షి దేవేంద్రనాథ్ టాగూరు రచనల నుంచి కొన్ని గీతాలు గానం చెయ్యబడ్డాయి. ఈ ఉత్సవాల సందర్భంలో కలకత్తా నుంచి భోలాపూర్ వరకు ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేయబడ్డాయి.

అజర్‌బైజాన్ భాషలో భారతీయ గ్రంథాలు

బాకు. (టాస్):- గత మూడు సంవత్సరాల్లో అజర్‌బైజాన్ భాషలో భారతీయ రచయితల గ్రంథాలు 165,000 ప్రతుల్లో ప్రచురించబడ్డాయి.

భారతీయ రచయితల కథల సంపుటి ఒకటి అజర్‌బైజాన్ భాషలో ప్రచురింపబడ్డది 20,000 ప్రతులలో అచ్చు వేయబడిన ఆ సంపుటిలో ప్రేమ్‌చంద్, ముల్క్‌రాజ్ ఆనంద్, కృష్ణచంద్ర మొదలైన వారి కథలు ఉన్నాయి.

కృష్ణచంద్ర నవల "మేల్కొన్న పొలాలు." రవీంద్రనాథ్ టాగూర్ నవల "నౌకాభంగం," ఖ్వాజా అహ్మద్ అబ్బాస్ వ్రాసిన మరి రెండు నవలలు ఈ మధ్య ప్రచురింపబడ్డాయి.

భారతీయ పౌరాణిక కథల సంపుటాలు రెండు అజర్‌బైజాన్ ప్రజలలో బహుళ ప్రచారంలో ఉన్నాయి.

ఉద్యోగ సాధక కేంద్రాల కృషి

హైదరాబాద్, డిసెంబర్ 21

ఆంధ్ర ప్రదేశ్‌లోని వివిధ ఉద్యోగ సాధక కేంద్రాలలో 1959 నవంబర్ నెలలో స్త్రీలతోసహా మొత్తం 20,148 మంది ఉద్యోగం కొరకు తమపేర్లు నమోదు చేయించుకున్నారు. వివిధ ఉద్యోగ సాధక కేంద్రాలలో పేర్లు నమోదయి ఉద్యోగాలు లభించకుండా వున్న వారి సంఖ్య యీ నెలాఖరులో 1,02,171 వుంది. 1959 అక్టోబర్ మాసాంతంలో ఇటువంటి వారు 94,534 మంది ఉన్నారు.

వివిధ ఉద్యోగ సాధక కేంద్రాల ద్వారా క్రింద్రటి నెలలో 1,410 మందికి ఉద్యోగాలు చూపబడగా యీ నెలలో 1710 మందికి చూపబడమైనది. వీరిలో 110 మంది స్త్రీలు, 199 మంది నిమ్న జాతుల వారు, 29 మంది నిమ్న తెగల వారు ఉన్నారు. వీరు గాక 34 మంది మాజీ సైనికులకూ, డిశ్చార్జి చేయపడిన 78 మంది ప్రభుత్వోద్యోగుల (కేంద్ర, రాష్ట్ర) కు ప్రభుత్వ, ప్రయివేటు రంగాలలో ఉద్యోగాలు పొందుటలో సహాయం చేయబడింది.

బద్వేల్ తాలూకా గ్రామదాన కార్యకర్తల గోష్ఠి

బద్వేల్, డిసెంబర్ 20

కడప జిల్లా బద్వేల్ తాలూకా గ్రామదాన కార్యకర్తల గోష్ఠి 26వ తేదీన జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ పి. బి. సి రెడ్డిగారి అధ్యక్షతన జరుగుతుంది. శ్రీ ఆర్. కె. పాటిల్ యీ గోష్ఠిని ప్రారంభిస్తారు.

కరాచీ, డిసెంబర్ 28

పాకిస్తాన్‌లోని గ్రామీణ పారిశ్రామిక కేంద్రాల స్థాపన నిమిత్తం ఫోర్డు ఫౌండేషన్ వారు 6 లక్షల డాలర్ల సహాయాన్ని ప్రకట

రేపు మధ్యాహ్నం 3-30 గంటలకు ప్రారంభం!

ఈగల్ ఫిల్మ్స్ వారి

ఉజాలా

మాలాసిన్హా, షమ్మీకపూర్, రాజ్‌కుమార్, కుమకుమ్.

సంగీతం: శంకర్ జైకిషన్

జియాటాకీస్-మల్లేపల్లి

వేలం అమ్మకం

జ్యూబిలీ హిల్స్ పైన బస్ స్టాప్ వద్ద 14 వ క్రాస్ రోడ్‌లో 39 నెంబరు గలిగిన మూడంతస్తుల బంగళా ఒకటి, 3846, 11822, 10633 చదరపు గజాల వైశాల్యం కలిగిన మూడు ప్లాట్లలో సహా పొసెషన్‌తో 1959 డిశంబర్ 27 వ తేదీ ఆదివారం నాడు ఉదయం 10 గంటలకు వేలం వేయబడును. బంగళాకు అన్ని ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేయబడి ఉన్నవి.

గఫూర్ అండ్ సన్స్
ఆక్షనర్స్, చత్తాబజార్,
హైదరాబాద్.
(Allied)

ఆయుర్వేద ఔషధం

వివాహిత స్త్రీలకు మాత్రమే

SEXA
LUCORRHOEA CURE

స్త్రీల కుసుమవ్యాధి (తెల్లబట్టకి) అద్భుతంగా పనిచేసే మందు. అందరు కెమిస్టుల వద్ద దొరుకును.

(A.P.C)

అనావృష్టి ప్రాంతాలపై పరిశోధన

న్యూఢిల్లీ, డిసెంబర్ 23

భారత దేశంలోని అనావృష్టి ప్రాంతాలపై పరిశోధనలను ఏర్పాటు చేయడానికి, స్వదేశ, విదేశాలలో అనావృష్టి ప్రాంతాలపై జరుగుతున్న పరిశోధనకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి విద్యా వైజ్ఞానిక సాంస్కృతిక సంస్థ ద్వారా ఇతర దేశాలకు దానిని అందజేయడానికి కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వ శాఖ వారు జాతీయ సమాచార సంఘాన్ని ఒక దానిని ఏర్పాటు చేశారు.

కేంద్ర వ్యవసాయ మంత్రి ఈ సంఘానికి అధ్యక్షులు. ఈ సంఘం జోద్పూర్‌లోని కేంద్ర అనావృష్టి మండల పరిశోధనా సంస్థ శాలూకు వివిధ విభాగాలు నిర్వహించ వలసిన ప్రాతిపదిక ప్రాయోగిక పరిశోధనా కార్యక్రమాలను ఆమోదిస్తుంది.

డాక్టర్ పట్టాభి మరణానికి సంతాపం

మద్రాస్, డిసెంబర్ 23

భారత జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు డాక్టర్ పట్టాభి మరణం పట్ల సంతాప సూచకంగా, నిన్న సాయంత్రం మద్రాసు కార్పొరేషన్ ఎలాంటి కార్యక్రమం జరుపకుండా వాయిదా వేయబడినది.

అకుంఠిత దేశభక్తుడు, భారత స్వాతంత్ర్య సమరయోధుడు అయిన డాక్టర్ పట్టాభిని కీర్తిస్తూ, కార్పొరేషన్ వారు సంతాప తీర్మానం మాత్రం చేసి, సభను వాయిదా వేశారు.

సికింద్రాబాద్ కార్పొరేషన్ స్థాయీ సంఘం

సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘం సోమవారం నాడు డాక్టర్ పట్టాభి ఆకస్మిక మరణానికి సంతాపం ప్రకటించారు బహుకాలంగా దేశానికి డాక్టర్ పట్టాభి చేసిన ఆదర్శప్రాయమైన సేవను కొనియాడి, ప్రత్యేకంగా ఆంధ్ర జాతి ఆయన కెంతో రుణపడి వున్నదన్నారు.

వరంగల్లు తాలూకా గ్రామాధికారుల మహాసభ

వరంగల్లు, డిసెంబర్ 23

గ్రామాధికారులు ఐక్యంగా వుండి తమ హక్కులను పొందాలని శాసన సభ్యుడు శ్రీ టి. హయగ్రీవాచారి మొన్న పర్వతగిరిలో జరిగిన వరంగల్ తాలూకా గ్రామాధికార్ల మహాసభను ప్రారంభిస్తూ ఉద్బోధించారు.

ఈ నెల 20వ తేదీనాడు జరిగిన ఈ సభకు శ్రీ వి గోవిందరావు అధ్యక్షత వహించారు. తాలూకాలోని 230 గ్రామాల నుండి 200 మంది ప్రతినిధులు హాజరైనారు.

సమావేశానికి విచ్చేసిన అతిథులకు స్వాగతమిస్తూ సమావేశకర్త శ్రీ వి మాణిక్యరావు స్వరాజ్య ప్రాప్తి తర్వాత అందరికీ శాసనరీత్యా హక్కులు ప్రసాదించబడినవి కాని గ్రామాధికారులు మాత్రం పూర్వం లాగే హక్కులు లేక బానిసత్వాలు అనుభవిస్తున్నారన్నారు గవర్నమెంటు మొదలు కొని పై ఆఫీసర్ వరకు సలాములు కొట్టి వారి కోర్కెలను నెరవేరుస్తూ, ఆఫీసర్ల ఆదరణ లేకుండా చాలీ చాలని స్కేళ్ళతో బాధలు పడుతున్నారని అన్నారు.

శ్రీ హయగ్రీవాచారి తమ ప్రసంగంలో గ్రామాధికారుల సమస్యలను అవగాహన చేసుకొని ప్రభుత్వం తగు సహాయం చేయాలని కోరారు

గ్రామాధికారులంతా సంఘటితులై బాధ్యతలతోపాటు హక్కుల సంరక్షణల కొరకు శాంతియుత పోరాటాన్ని జరపాలని, ప్రభుత్వం ప్రజల సమస్యలను వారి మనస్తత్వాలను అర్థం చేసుకొని ఆకలిదప్పు చేసుకొనివున్న గ్రామాధికారులకు కూడా స్థానిక సంస్థలకు మెంబరుగా నిలబడే అర్హతను ప్రసాదించాలని కోరారు.

ఘణపురం నాన్‌బ్లాక్ సమితి అధ్యక్షులు శ్రీ యస్. రామాచారి ప్రసంగిస్తూ, ప్రభుత్వం గ్రామాధికారులకిచ్చే స్కేలు నెలకు పది రూపాయలు పడుతున్నదని, ఈలా చాలీ చాలని ఆర్థిక సహాయంతో ఉన్న అతను అధికార్ల మెప్పును, ఆదరణను పొందటానికి డొంక తిరుగుళ్ళు తిరగవలసి వస్తుందని అన్నారు.

నల్లబెల్లి సర్పంచ్ శ్రీ దుగ్గెల మాధవరావు తమ ప్రసంగంలో ప్రభుత్వ శాసనాలను, అమలు జరిపే వీరికి పంచాయతీలలో పాల్గొనే అవకాశాన్ని కల్పించాలన్నారు.

శ్రీ పి. రంగారావు ప్రసంగిస్తూ గ్రామాధికారులు రాజ్యంగా నిపుణులవంటి వారని అన్నారు.

శ్రీయుతులు శంకరరావు, కడిపికొండ గోపాలరావు, వీరయ్య కూడా ప్రసంగించారు.

శ్రీ పింగిలి వెంకట్రాంరావు: అధ్యక్షతలో ఎన్నికలు జరిగి ఈ క్రింది వారు ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు: అధ్యక్షులు: శ్రీ పింగిలి వెంకటేశ్వరరావు (అనంతసాగరం), ఉపాధ్యక్షులు: శ్రీయుతులు అన్నమనేని చలపతిరావు (కనపర్తి), బి. రాఘవరెడ్డి (వరంగల్), కార్యదర్శి: శ్రీ మండువ శ్రీనివాసరావు (యాంపేట), సంయుక్త కార్యదర్శులు: రహమాన్ షరీఫ్ (పెద్దపెండ్యాల), కాట్రపల్లి గోపాలరావు (పోతరాజుపల్లె), కోశాధిపతి: దేవరాజు గోపాలరావు (బొడ్లపల్లి).

తెలంగాణా గ్రామాధికారుల కన్వెన్షన్‌ను జనవరి మాసంలో జరుపుటకు గాను సభ్యులు కనబరిచిన ఉత్సాహం పట్ల కార్యవర్గం తమ హర్షాన్ని ప్రకటించింది. —మా. వి.

పారుడు వ్యాధి నివారణ కార్యక్రమం

మెదక్, డిసెంబర్ 22

పశువుల పారుడు వ్యాధి నిరోధక కార్యక్రమాన్ని పశుగణ శాఖాధిపతి డాక్టర్ పి. యం. యన్. నాయుడు నేడు మెదక్‌లో ప్రారంభించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి మెదక్ జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఆర్. నరసింహారెడ్డిగారధ్యక్షత వహించారు. జహీరాబాద్ - హైదరాబాద్ రోడ్డు వెంట గ్రామాలలోని అదనపు పాలను సేకరించి జంట నగరాలకు సరఫరా చేసే పథకం ఒకటి త్వరలో ప్రారంభించబడ నున్నట్లు వెల్లడించారు.

ప్రత్యేక విదర్భ సాధనకు "అడవి సత్యాగ్రహం"

నాగపూర్, డిసెంబర్ 22

ప్రత్యేక విదర్భ రాష్ట్ర సాధనకు తాము జరపనున్న ఉద్యమంలో ఒక భాగంగా 1960 మార్చి 4 వ తేదీనాడు నాగపూర్ పరిసరాలలోఉన్న రిజర్వ్ అడవులలోకి ప్రవేశించి "అడవి సత్యాగ్రహం" జరుపు తానని 'నాగ విదర్భ ఆందోళన సమితి చర్యా సంఘం అధ్యక్షులు శ్రీ బ్రిజ్‌లాల్ బియాని ప్రకటించారు. ఈ సత్యాగ్రహం కేవలం లాంఛనప్రాయమైనది మాత్రమేనని, అడవికి నష్టం కల్గించమని ఆయన స్పష్టీకరించారు.

రెండవ ప్రణాళికలో పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం

బొంబాయి ప్రభుత్వ ఆక్షేపణలు గూర్చి అసెంబ్లీలో మంత్రి ప్రకటన

హైదరాబాద్, డిసెంబర్ 23

పోచంపాడు ప్రాజెక్టును రెండవ ప్రణాళికలో చేర్పించటానికి రాష్ట్ర ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నదని, ఈ ప్రాజెక్టు నిర్మాణానికి బొంబాయి ప్రభుత్వం తెల్పిన ఆక్షేపణలు ఉపసంహరించు కోగలదని ఆశిస్తున్నామని రాష్ట్ర అసెంబ్లీలో పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ జె. వి. నరసింగరావు నేడు చెప్పారు.

పోచంపాడు ప్రాజెక్టు మధ్య రకం ప్రాజెక్టు అని. ఇది 60 టి. సి. ఎం. నీరును మాత్రమే వినియోగించు కొంటుందని ఆయన అన్నారు. గత వారాంతంలో ఇరిగేషన్ స్పెషల్ చీఫ్ ఇంజినీర్ బొంబాయిలోని తమ ప్రత్యామ్నాయ అధికారితో చర్చలు జరిపారని, నది దిగువ భాగంలో 120 టి. సి. ఎం నీరు లభ్యం కాగలదని వారు అంచనా వేశారని మంత్రి చెప్పారు. త్వరలోనే తాము కూడా బొంబాయి వెళ్ళి అక్కడ ఇరిగేషన్ మంత్రితో సంభాషణలు జరుపుతామని ఈ ప్రాజెక్టుకు బొంబాయి ప్రభుత్వం తమ ఆక్షేపణలు ఉపసంహరించు కొంటుందని ఆయన ఆశాభావాన్ని ప్రకటించారు.

లోతు నీటిలో చేపలు పట్టడం

జంట నగరాలలో జాలర్లకు శిక్షణ

హైదరాబాద్, డిసెంబర్ 21

హైదరాబాద్‌లోని భారత ప్రభుత్వ మత్స్య విస్తరణం విభాగమూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మత్స్య శాఖ సమిష్టిగా లోతు నీటిలో చేపలు పట్టడంలో శిక్షణ కోర్సును నవంబర్ 16 వ తేదీ నుంచి డిసెంబర్ 15 వ తేదీవరకు నెరోజులపాటునిర్వహించాయి. ఇటువంటి శిక్షణజరగడం రాష్ట్రంలో ఇదేమొదలు. ఈ కోర్సు డిసెంబర్ 15 వ తేదీన ముగిసింది.

హైదరాబాద్, సికింద్రాబాద్‌కు చెందిన ఇరవై మంది జాలర్లు యీ శిక్షణ పొందారు. శిక్షణ రెండు విధాలుగా ఇవ్వబడింది ఒకటి శాస్త్ర సంబంధమైనది. రెండవది ప్రత్యక్షమైనది శాస్త్ర సంబంధమైన శిక్షణలో ఆధునిక పద్ధతులలో చేపలు పట్టడానికి అవసరమయ్యే పరికరాలు మొదలైన వాటిని గురించి, జీవ శాస్త్రం, చేపలను భద్రపరచడం, విక్రయించడం తదితర విషయాలను గురించి ఉపన్యాసాలు ఇవ్వబడినవి ప్రత్యక్ష శిక్షణలో పడవను నడపడం, పడవ తయారు చేయడం, వల వేయడం వల తయారు చేయడం మొదలైనవి నేర్పబడినవి.

ఆంధ్రప్రదేశ్ మత్స్యశాఖ డైరెక్టర్ శ్రీ వి. జాన్ ముగింపుఉత్సవానికి అధ్యక్షత వహించారు. శాసన సభ్యుడు శ్రీ వాసుదేవ నాయక్ ప్రధాన అతిథిగా ఆహ్వానించబడినారు. సహాయ మత్స్య విస్తరణాధికారి శ్రీ ఎస్. జె రాజన్ నివేదిక చదివారు. తరువాత శిక్షణుల తరపున శ్రీ మైసయ్య మట్లాడుతూ యీశిక్షణ వల్ల తమకుచాలా ప్రయోజనం కలిగిందన్నారు. శిక్షణ కాలాన్ని పొడిగించాలని ఆయన కోరారు. ప్రదేశ్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు శ్రీ లక్ష్మయ్య మాట్లాడుతూ తెలంగాణాలో మొట్టమొదటి సారిగా ప్రారంభింపబడిన యీ శిక్షణ విజయ వంతంగా సమాప్తమైనందుకు తమ సంతోషం ప్రకటించారు.

శ్రీ నాయక్ ప్రసంగిస్తూ శిక్షణులు తాము శిక్షణ కాలంలో పొందిన సాంకేతిక, శాస్త్రీయ పరిజ్ఞానాన్ని వంశపారంపర్యంగా వస్తున్న తమ జాలరి వృత్తిని వినూత్న పద్ధతులద్వారా అభివృద్ధి పరచడానికి చక్కగా వినియోగించుకోవాలని కోరారు. పిమ్మట ఆయన రాష్ట్ర, కేంద్ర మత్స్యశాఖల సమిష్టి ఆధ్వర్యాన ఇవ్వబడిన సర్టిఫికెట్లను పంచారు. శిక్షణకాలంలో జరుపబడిన పోటీలలో గెలుపొందిన వారికి కప్పులు కూడా పంచిపెట్టబడినవి. వీటిని ప్రదేశ్ గంగపుత్ర సంఘంవారు బహూకరించారు. వచ్చే జట్టులనుంచి శిక్షణ కాలాన్ని పెంచడానికి తాను ప్రయత్నించ గలనని మత్స్యశాఖ డైరెక్టర్ హామీ యిచ్చారు. ఆ తరువాత ఆయన శిక్షణుల కందరికీ తలా రూ. 30 ల స్టయిఫండు మొత్తాన్ని పంచిపెట్టారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యీ సొమ్ము మంజూరు చేసింది.

మఖ్తల్ తాలూకా గ్రంథాలయ మహాసభ

మఖ్తల్, డిసెంబర్ 18

మఖ్తల్ తాలూకా గ్రంథాలయ మహాసభను వచ్చే మార్చిసెలలో జరపాలని 16వ తేదీ కార్యవర్గ సమావేశం తీర్మానించినది. ఈ సభ సందర్భంగానే సాహిత్య గోష్ఠి, పండిత, కవి సన్మానం జరపడానికి గూడా నిశ్చయించారు.

ప్రభుత్వోద్యోగుల అవినీతి

బహిరంగ విచారణకు 94 కేసులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 23

భారత ప్రభుత్వ ప్రత్యేక పోలీసు శాఖ యీ సంవత్సరం అక్టోబరులో 94 కేసుల విషయంలో బహిరంగ విచారణలు ప్రారంభించింది. 17 మంది గెజిటెడ్ ఉద్యోగులతో సహా మొత్తం 87 మంది ప్రభుత్వోద్యోగులకు వాటితో సంబంధం వున్నది. రైల్వేలు, సి. పి. డబ్ల్యు. డి. ఆదాయపు పన్ను శాఖల శాలూకు ఇద్దరేసి, కేంద్ర వాణిజ్య పరిశ్రమలు, నిర్మాణాలు గృహాలు, సరఫరా, కార్మిక మంత్రిత్వ శాఖలూ, తంతి తపాలా శాఖ, హీరాకుడ్ ప్రాజెక్టు, హిందుస్థాన్ ఉక్కు కర్మాగారం, కాండ్లా రేవు, జాతీయ చిన్న మొత్తాల పొదుపు ఉద్యమం, సైన్యం శాలూకు ఒక్కొక్కరూ పై వారలో వున్నారు. రైల్వేలకు చెందిన ఇద్దరు ఉద్యోగులూ, టెలిఫోన్సు శాఖకు సంబంధించిన ఒక ఉద్యోగి లంచాలు తీసుకుంటుండగా పట్టుబడ్డారు

అదే నెలలో నలుగురు గెజిటెడ్ ఉద్యోగులతో సహా మొత్తం 10 మంది ప్రభుత్వోద్యోగుల పైన లంచగొండితనం, అవినీతి, దగా, ద్రవ్యాపహరణ నేరాలకు ప్రాసిక్యూషనులు దాఖలు చేయ బడ్డాయి. పదిమంది గెజిటెడ్ ఉద్యోగులూ, 39 మంది ప్రభుత్వోద్యోగులూ సంబంధం గల 82 కేసులు ప్రభుత్వ శాఖలకు చర్య తీసుకునే నిమిత్తం నివేదించ బడ్డాయి.

శిక్షలు పడ్డ నలుగురు ప్రభుత్వోద్యోగులూ, 5 గురు యితర వ్యక్తులలో ఉత్తర రైల్వేకు చెందిన స్పెషల్ ట్రావెలింగు టికెట్ ఎగ్జామినర్ వున్నారు ఆయన టిక్కెట్లు లేని ప్రయాణీకుల నుంచి సొమ్ము వసూలు చేసి దానిని అవహరించినందుకు ఒక సంవత్సరం కఠిన శిక్ష విధించబడింది. ఇద్దరి గెజిటెడ్ ఉద్యోగులతో సహా 17 మంది ప్రభుత్వోద్యోగులపైన ఆయా ప్రభుత్వ శాఖల ద్వారా చర్య తీసుకున్నారు.

నాన్ గెజిటెడ్ ఉద్యోగులలో ఒకరిని బర్తరఫ్ చేశారు. ఇద్దరిని సర్వీసు నుంచి తొలగించారు. ఆరుగురికి ఉద్యోగపు హోదా తగ్గించడం లేక జీతం తగ్గించడం జరిగింది.

ఆస్ట్రియా పాధాని ఇండియా పర్యటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 22

ఆస్ట్రియా చైన్సెలర్ డాక్టర్ బ్రూనో పిట్టర్‌మన్ వచ్చే నెల భారత దేశంలో అధికార పర్యటన జరుపుతారని నేడిక్కడ ప్రకటించారు

వరంగల్ జిల్లా ప్రభుత్వోపాధ్యాయుల సంఘం

వరంగల్లు, డిసెంబర్ 22

వరంగల్ జిల్లా ప్రభుత్వోపాధ్యాయ సంఘ సర్వసభ్య సమావేశం శ్రీ కె జగదీశ్వరరావు అధ్యక్షతన జరిగి ఈ క్రింది కార్యవర్గం ఎన్నుకోబడింది:

అధ్యక్షులు: శ్రీ యం. సత్యనారాయణరావు, ఉపాధ్యక్షులు: శ్రీ రాధాకిషన్, శ్రీ రాధాకిషన్‌రావు, ప్రధాన కార్యదర్శి: శ్రీ యం. సుబ్రహ్మణ్యం, సహాయ కార్యదర్శి: శ్రీ వెంకటనారాయణ, కోశాధిపతి: శ్రీ రంగయ్య.

ప్రజాస్వామిక వికేంద్రీకరణ జయప్రదం కావాలంటే స్థానిక సంస్థల పాలకులకు, ఉపాధ్యాయులకు మధ్య సన్నిహిత సంబంధాలు ఉండటం అత్యవసరమని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయుల సంఘ రాష్ట్రాలిక అధ్యక్షులు శ్రీ ముత్తారెడ్డి వరంగల్ జిల్లా ప్రభుత్వ ఉపాధ్యాయుల పరిషత్తును ప్రారంభిస్తూ అన్నారు.

ఈ సభకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి దాదాపు 500 మంది ఉపాధ్యాయులు వచ్చారు. జిల్లా ఉపాధ్యాయ పరిషత్తు అధ్యక్షులు శ్రీ యం. సత్యనారాయణరావుఅధ్యక్షతవహించారు.

శ్రీ ముత్తారెడ్డి తమ ఉపన్యాసంలో ఒక్క ఇన్‌స్పెక్టర్ తప్ప నియామకాలు, బదిలీలు, వేతనాలు వగైరా అన్ని వ్యవహారాలను విద్యా శాఖకు బదులు స్థానిక సంస్థలే ఇక ముందు చూస్తుంటాయని, అందువల్ల పంచాయతీ పరిషత్తు అధికారులు, ఉపాధ్యాయులు ఒకరినొకరు అర్థం చేసుకోవడం అవసరం. అధికార దుర్వినియోగం జరుగకుండా జిల్లా పరిషత్తు అధ్యక్షులు చూడాల్సి వుంది. ఉపాధ్యాయులు నిరాశ పడవలసిన అవసరం లేదు నిరక్షరాస్యతా నిర్మూలనయే ఉపాధ్యాయుని కర్తవ్యం అని జిల్లా పరిషత్తుకు అధ్యక్షులుగా ఎన్నికైన శాసన సభ్యుడు శ్రీ ఎర్రబల్లి వెంకట్రామనర్సయ్య ఉపాధ్యాయ సమస్యల పట్ల ప్రదర్శించిన సానుభూతిని ఉదహరించి ఇక ముందు కూడా ఆయన అలాగే సానుభూతితో వ్యవహరిస్తారని ఆశాభావాన్ని ప్రకటించారు.

సభా ప్రారంభంలో డాక్టర్ పట్టాభి మృతికి సంతాపం తెలుపుతూ మౌన ప్రార్థనలు చేశారు. జిల్లా ఉపాధ్యాయ పరిషత్తు కార్యదర్శి శ్రీ ఎం. సుబ్రహ్మణ్యం స్వాగతోపన్యాసం చేశారు.

జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ ఇ. వెంకట్రామనర్సయ్య M. L. A ప్రసంగిస్తూ తన యావచ్ఛక్తిని వినియోగించి సమన్వయాన్ని సాధిస్తానని చెప్పారు. ప్రజా స్వామిక వికేంద్రీకరణంలో ఉపాధ్యాయుల బాధ్యతలను ఆయన విశద పరచారు.

సభాధ్యక్షులు శ్రీ సత్యనారాయణ ప్రసంగం అనంతరం ధన్యవాదాల సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

— మా. వి.

రాష్ట్రంలో వ్యవసాయ విశ్వ విద్యాలయం

హైదరాబాద్, డిసెంబర్ 22

అమెరికాలోను, ఇతర విదేశాలలోను నిర్వహింప బడుతున్న వ్యవసాయ విశ్వ విద్యాలయాల పద్ధతిలో ఆంధ్ర ప్రదేశ్‌లో ఏర్పడ నున్న వ్యవసాయ విశ్వ విద్యాలయం నిర్వహింపబడుతుందని లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి అన్నారు.

కౌన్సిల్‌లో సప్లిమెంటరీ డిమాండుల ప్రతిపాదన సందర్భంగా జరిగిన చర్చకు ఆర్థిక మంత్రి సమాధానం చెబుతూ, వ్యవసాయ దారుల పిల్లలకు వ్యవసాయ శాస్త్రంలో ఆధునిక పరిజ్ఞానం పెంపొందించి, తద్వారా ఉత్పత్తులు పెంపు చేసేందుకు యీ వ్యవసాయ విశ్వ విద్యాలయం దారి తీయగలదన్నారు.

భూమి శిస్తులో పంచాయతీలు, పంచాయతీ సమితులకు యిస్తున్న వాటా 100 కి 7.5 మాత్రమే అన్న ఒక కమ్యూనిస్టు సభ్యుని విమర్శను ఖండిస్తూ రాష్ట్రం మొత్తంమీద వసూలయ్యే 8 కోట్ల రూపాయల భూమి శిస్తులో 2 కోట్ల 7.5 లక్షలు, అంటే 32 శాతం పైగానే పంచాయతీ సమితులకు పంచాయతీలకు లభించనున్నదన్నారు ప్రభుత్వోద్యోగుల కొత్త వేతనాల స్కేళ్లు 1958 నవంబర్ 1 వ తేదీన అమలు లోనికి వచ్చినట్లు పరిగణించి, జీతాల తేడా ఇవ్వబడుతుందన్నారు.

ప్రస్తుతం రాష్ట్రంలో 8 వైద్య కళాశాలలున్నాయనీ, వాటిని ఎంతో అభివృద్ధి చేయవలసి వున్నదనీ అంటూ, మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో గూడా కొత్తగా వైద్యకళాశాలలు ప్రారంభించడం జరుగనేర దన్నారు.

పాఠశాలలలో విద్యార్థులకు మధ్యాహ్నం ఉచిత భోజనం పెట్టే పని పంచాయతీలకు, లేక సాంఘిక సేవా సంస్థలకు అప్పగించబడునే గాని కంట్రాక్టర్లకు యివ్వబడదని స్పష్ట పరచారు.

చర్చలో కొల్లా వెంకయ్య, యస్ రామకృష్ణయ్య, రాఘవదాసు మున్నగు పలువురు ప్రతిపక్ష సభ్యులు పాల్గొన్నారు

కడప జిల్లాలో ఆర్. కె. నెహ్రూ పర్యటన

కడప, డిసెంబర్ 20

అఖిల భారత నవ నిర్మాణ సమితి సమావేశ కర్త, ప్లానింగ్ కమిషన్ మాజీ మెంబర్ శ్రీ ఆర్. కె. నెహ్రూగారు కడప జిల్లాలో ఈ నెల 25, 26 27 తేదీలలో పర్యటన చేయనున్నారు. వీరి వెంట శ్రీ సాధు సుబ్రహ్మణ్యం, శ్రీ ప్రభాకరం, రామలింగారెడ్డి గారలు పర్యటనలో పాల్గొంటారు

రావల్పిండి, డిసెంబర్ 22

పాకిస్తాన్‌లోని అజాద్ కాశ్మీర్ రాజధాని నగరం ముజఫరాబాద్‌కు ఏడు మైళ్ల దూరంలో ఇవ్వాళ ఒక బస్‌కు ప్రమాదం సంభవించగా 12 మంది ప్రయాణీకులు మరణించారు; 11 మందికి దెబ్బలు తగిలాయి.

శ్రీవత్సవారి
కెమొడెమ్
నొప్పులకు, వాపులకు
ఉపయోగకరమైన
అంజనము
శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్
ప్రొపరైటరు నిజుతోట సుదాకరం

రు. 6/ కు వాచి

16 జ్యూయల్స్ రిస్టు వాచి 5 ఏండ్ల గ్యారంటీతో రు. 6-కు మా కెయిన్ సిస్టమ్ స్క్రింక్రిందదొరుకును. పోస్టేజి అదనం మా కామిసీ సెంటును ప్రచారం చేయడానికి ఈ స్కీము ప్రవేశ పెట్టబడినది. పూర్తి సంతృప్తి కలుగును. లేనిచో సొమ్ము వాపసు. నేడే వ్రాయండి:

London Commercial Co.
P. B. 2 W-55 Amritsar.

భవన నిర్మాణానికి

అనుగుణ్యమైన ప్లాట్లను అమ్మదలచిన గాని, కొనదలచిన గాని మాతో సంప్రదించండి:

మోడరన్

గవర్నమెంట్ అండ్ పబ్లిక్ అక్షనర్స్
మాలకుంట రోడ్, హైదరాబాద్.
ఫోన్ నెం: 5887

అన్ని భాషలలోరబ్బరుముద్రలకై
సుందర్‌అండ్‌కో.
SUNDER & CO. RUBBER STAMPS
సుల్తాన్‌బజార్ హైదరాబాద్ 818.
బట్టలఅట్టలు విసిముద్రా

DISTRIBUTORS:
RAJENDRA KUMAR & CO.
236, ABDULREHMAN ST.
BOMBAY-1
RITESHARP Pens
GHORUPDEV, BOMBAY 10

6 వ దిగ్విజయ సంయుక్త వారం!

ఎమ్. ఏ. వి. పిక్చర్స్ వారి

ఆలుమగలు

జగ్గయ్య, జానకి, గిరిజ, రమణారెడ్డి

26-12-59 నుంచి

కమల్ చిత్ర రామా షీష్‌మహల్ సెలెక్ట్

హైదరాబాద్ సికింద్రాబాద్ వరంగల్ అమీర్‌పేట బోలారం

ఆటల సమయాలు: 6-00, 9-30

(Trupix) — ప్రభాత్ పిక్చర్స్ రిలీజ్ —

మానవ సౌహార్దతకు, సౌభ్రాతృత్వానికి చిహ్నంగా ప్రపంచ మంతటా సాంప్రదాయ సిద్ధంగా కానుకలను ఈ కాలంలో ఒకరికొకరు పంపుకొని ఆనందోత్సాహాలతో పేడుకలను జరుపుకొంటారు.

టి. బి. సీళ్ళను కొని మీరు పంపే క్రిస్‌మస్ గ్రీటింగ్ కార్డుల మీద, తామకల బంగీల మీద అంటించండి. క్షయ రోగంతో బాధపడుతున్న వారికి ఈ విధంగా మీరు సహాయం చేసిన వారవుతారు.

ఒక టి. బి. సీలు ఖరీదు 10 నయా పైసలు మాత్రమే.

సీళ్ళు దొరుకుచోట్లు: ది ఎక్స్-అఫీషియో సెక్రటరీ, ట్యూబర్ క్యులోసిస్ ఎసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, బి. సి. జి, సెంటర్, బర్కత్‌పుర, హైదరాబాద్-ద. ఆంధ్ర ప్రదేశ్‌లో హెల్త్ ఆఫీసర్స్, మెడికల్ ఇన్‌స్టిట్యూషన్స్, ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్, జిల్లా కలెక్టర్లు, తాశిల్దార్లు.

పదవ టి. బి. సీళ్ళ అమ్మకం ఉద్యమం న్యూఢిల్లీలోని టి. బి. ఎసోసియేషన్ అఫ్ ఇండియాచే నిర్వహించ బడుచున్నది.

ప్రకటన వేయించిన వారు, మఫత్‌లాల్ గంగాల్ ఖాయ్ అండ్ కో ప్రయివేట్ లిమిటెడ్, బొంబాయి.

మీ వ్యాపార కేంద్రాలను, మీ గృహాలను సంరక్షించుకొనడానికి

చార్ మినార్

ఆస్‌బెస్టోస్ సిమెంట్ ప్రొడక్ట్సును ఉపయోగించండి

చూడటానికి ఇంపుగా ఉండటం, చౌకధరలకు దొరకటం, ఎటువంటి ఇంటికైనా అనువుగా ఉండటం చార్ మినార్ ఆస్‌బెస్టోస్ ప్రొడక్టుల ప్రత్యేకతలు

మీ అవసరాలన్నింటికీ చార్ మినార్ సిక్సెస్, డెక్కన్ ప్లాట్ షీట్లు, పైపులు తదితర ఎక్సెసరీలను కోరి లాభం పొందండి

మీకు సమీపంలో ఉన్న డీలరులను కలుసుకోండి లేదా, వివరాల కరపత్రాలకై వ్రాసి తెప్పించుకోండి

హైదరాబాద్ ఆస్‌బెస్టోస్ సిమెంటు ప్రొడక్ట్సు లిమిటెడ్

సనత్‌నగర్, హైదరాబాద్-16.

టెండరు నోటీసు

నల్లగొండ, మార్యాపేట, భువనగిరి దవాఖానాలకు సం. 1960-61నకు భోజన సామగ్రి సరఫరా చేయుటకు తేది 4-1-1960 లోగా టెండర్లు కావలెను.

వివరము లన్నియు అచ్చటి మెడికల్ ఆఫీసరు గారి వద్ద వెంటనే తెలుసుకొనవచ్చును.

సివిల్ సర్జన్, నల్లగొండ.

హైదరాబాద్ లామినేటెడ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్

పేర్ హోల్డర్లకు నోటీసు

దిగువ తెలిపిన ప్రత్యేక తీర్మానాన్ని, సాధారణ తీర్మానాలను, పరిశీలించి నముచితమని తోచినట్లయితే వాటిని ఆమోదించడానికి గాను కంపెనీ వాటాదార్ల అసాధారణ సర్వసభ్య సమావేశ మొకటి బుధవారం, 1960 జనవరి 20 వ తేదీన మధ్యాహ్నం 2-30 గంటలకు సికింద్రాబాద్‌లో 183/184 రాష్ట్రపతి రోడ్‌లో నున్న కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయంలో జరుగును. పై విషయానికి సంబంధించి 1956 కంపెనీల చట్టంలోని 173 వ సెక్షన్ ప్రకారం అవసరమయ్యే వివరణ పట్టిక క్రింద ఇవ్వబడినది.

1. ప్రత్యేక తీర్మానము

"ఈ కంపెనీ డైరెక్టర్లయిన శ్రీయుతులు హెచ్. వి పోటర్, జి. డబ్ల్యు. హోడ్స్, సి. ఎస్. త్యాబ్జీ, ప్రతిపాదించబడిన ప్రత్యామ్నాయ డైరెక్టరు శ్రీ జి. డబ్ల్యు. హోడ్స్ బొంబాయి లోని బేక్‌లైట్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్ లో డైరెక్టర్లుగా ఉన్నప్పటికీ, ఈ కంపెనీ తయారు చేసే వస్తువులను భారత యూనియన్‌లో విక్రయించడానికి సోల్ సెల్లింగ్ ఏజంట్లుగాను, అట్టి వస్తువులను భారతదేశం నుంచి ఎగుమతి చేయడానికి సోల్ సెల్లింగ్ ఏజంట్లుగాను ఉండుటకు కంపెనీ క్రింద ఆఫీసులను లేక లాభాలలో స్థానాన్ని కలిగియున్న బొంబాయిలోని బేక్‌లైట్ (ఇండియా) ప్రయివేట్ లిమిటెడ్‌కు, కంపెనీ సమ్మతిని ఇవ్వవచ్చునని, అది ఇందు మూలముగా ఇవ్వబడినదని తీర్మానించడమైనది."

2. సాధారణ తీర్మానము

"ఈ సమావేశంముందు ఉంచబడి, గుర్తింపు నిమిత్తం కంపెనీ సెక్రటరీ అయిన శ్రీ జె. డి. ఫాస్టర్ సంతకం చేసిన డ్రాఫ్ట

దేశంలో బౌద్ధ మత ప్రచారం

శ్రీ రాజభోజ్ విజ్ఞప్తి

కలకత్తా, డిసెంబర్ 22

దేశంలో ప్రశాంతంగా బౌద్ధ మతాన్ని వ్యాప్తి చెయ్యాలని పార్లమెంట్ సభ్యుడు, భారతీయ బౌద్ధ సంఘం అధ్యక్షులు శ్రీ పి. యన్. రాజభోజ్ నేడిక్కడ అభ్యర్థించారు. భారత మహాబోధి సంఘంలో జరిగిన ఒక సిన్మాన సభలో ఆయన ప్రసంగించారు. దేవప్రియవాలి సింహ అధ్యక్షత వహించారు.

దేశంలో కులతత్వాన్ని నిర్మూలించడానికి సింహళీయులు అనుసరించిన పద్ధతులను అనుసరించవలసిందని ఆయన విజ్ఞప్తి చేశారు. బుద్ధదేవుడు ప్రవచించిన పంచశీల సిద్ధాంతాలను వివరించి, ప్రధాని నెహ్రూ ప్రస్తుతం వ్యాప్తం చేస్తున్న ఆ సిద్ధాంతాన్ని అంతా బలపరచాలని ఆయన అన్నారు. టిబెట్ లో బౌద్ధులు హింసకు గురిచెయ్యబడుతున్నారని, ఒక దేశంలోని మతాన్ని కించే అధికారం మరో దేశానికి లేదనీ ఆయన అన్నారు.

ప్రధాని నెహ్రూ సరిహద్దుల విషయంలో అమలపరిస్తున్న విధానానికి ఎవరూ అడ్డంకులు కల్గించవద్దని విజ్ఞప్తి చేశారు. పంచశీల సిద్ధాంతాన్ని అనుసరిస్తున్న భారతదేశం విజయం తథ్యమని కూడా ఆయన అన్నారు.

అఖిల భారత చేనేత కాంగ్రెస్ సమావేశాలు

జనవరి 2 నుంచి లక్నోలో ప్రారంభం

హైద్రాబాద్, డిసెంబర్ 23

అఖిల భారత చేనేత కాంగ్రెస్ సమావేశాలు లక్నోలో వచ్చేనెల 2 వ తేదీల్లో జరగగలవని అధ్యక్షుడు ఆచార్య రంగా నేడు వెల్లడించారు. ఈ కాంగ్రెస్ కార్యవర్గం జనవరి 1 వ తేదీని సమావేశమై ఎజండాను రూపొందిస్తుంది. నూలుధరలు, సహకార నేత మిల్లుల నిర్మాణం మొదలైన విషయాలపై కూడా చర్చలు జరుగుతాయి.

లోక్‌సభలో స్వతంత్ర పార్టీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 23

లోక్‌సభ బడ్జెట్ సమావేశం నుంచి ఒక ప్రతిపక్షంగా పని చెయ్యడానికి అవసరమైన ఏర్పాట్లను చేసుకొనే నిమిత్తం లోక్‌సభలోని స్వతంత్ర పార్టీ సభ్యులు నిన్న యిక్కడ సమావేశమైనారు. స్పీకర్‌ను కలుసుకొని తమ పక్షానికి కూడా యితర ప్రతిపక్షాలకు యిచ్చే సౌకర్యాలను యివ్వాలని కోరడానికి కూడా వీరు నిశ్చయించారు. ఈ పక్షానికి ఆచార్య రంగా నాయకుడుగానూ, శ్రీ మసానీ ఉప నాయకుడుగానూ వ్యవహరిస్తారు. ఈ పక్షంలో మొత్తం 10 మంది సభ్యులున్నారు.

భారత సాంఘిక సేవా సంస్థ సదస్సు

నేడే ప్రారంభం

న్యూఢిల్లీ, డిసెంబర్ 23

పట్టణాలలో సాంఘికాభివృద్ధి సమస్యలను చర్చించడానికి భారత సాంఘిక సేవా సంస్థ ఏర్పాటు చేసిన సదస్సు నెలాఖరు వరకు జరుగుతుంది. ఈ సంస్థ 11 వ జాతీయ సమావేశం కూడా ఈ నెల 27 నుంచి 31 వరకు జరుగుతుంది.

ఈ సదస్సు ఖర్చు 9 వేలకు మించరాదనే షరతులో ప్రణాళికా సంఘం ఖర్చులో సగం భాగాన్ని గ్రాంటుగా ఇవ్వడానికి అంగీకరించింది.

పట్టణ ప్రాంతాలలో వ్యక్తిగతంగానూ, సామూహికంగానూ ఉన్న శక్తి యుక్తులను సమీకరించి సాంఘికాభివృద్ధిని సాధించడానికి అవలంబించవలసిన పద్ధతులను గురించి ఈ సదస్సు చర్చిస్తుంది.

టౌన్ ప్లానింగ్, పరిసరాల ప్లానింగ్, పట్టణాల అభివృద్ధి, గృహవసతి, కనీస పౌర సౌకర్యాలు మొదలైన సమస్యలపై కూడా చర్చలు జరుగుతాయి.

భారత దేశంలో ముడి ఇనుము ఉత్పత్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 21

భారత దేశంలో ఈ సంవత్సరం అక్టోబర్ నెలలో 7,19,000 మెట్రిక్ టన్నుల ముడి ఇనుము ఉత్పత్తి అయింది.

1959 సంవత్సరం, ప్రారంభం నుంచీ 68,86,000 మెట్రిక్ టన్నుల ముడి ఇనుము ఉత్పత్తి అయింది. ఈ మొత్తం 1958 లోని ఉత్పత్తికంటే నూటికి 27 వంతులు ఎక్కువ.

పై నెలలో ఇనుము ఉక్కు ఫ్యాక్టరీలకు 5,04,000 మెట్రిక్ టన్నులూ, ఎగుమతి మార్కెట్ కు 1,61,000 మెట్రిక్ టన్నులు సరఫరా చేశారు.

నైరోబీ, డిసెంబర్ 22

నైరోబీలో ముగ్గురు ఆఫ్రికన్లు ఈ రోజున ఒక సిక్కు వృద్ధుపై దాడి జరిపారు. గత ఆదివారం నాడు ఇదేచోట ఆఫ్రికన్లకు, ఆసియా వారికి ఘర్షణ జరిగినది.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త

ఉస్మాన్ గంజ్, హైద్రాబాద్ అం.ప్ర.
ఫోన్: నెం. 4255
బుధవారం, 23-12-59

నన్నబియ్యము	75-0-0	88-0-0
,,	62-0-0	66-0-0
దొడ్డుబియ్యము	57-8-0	58-4-0
అక్కుల్లు బి॥	56-0-0	57-10-0
19నెం. బియ్యము	58-0-0	60-0-0
24నెం. బి॥	76-0-0	78-0-0
యస్. కె. కె. బి॥	74-0-0	75-0-0
కుసుమ బి॥	70-0-0	71-0-0
ధిల్లీభోగాలు బి॥	72-0-0	78-0-0
తెల్ల జొన్నలు	50-8-0	54-0-0
చట్టి ,,	39-12-0	42-0-0
పచ్చ ,,	39-0-0	40-0-0
పసుపు	92-0-0	115-0-0
ఎర్రకందులు చి॥	41-11-0	42-0-0
పెసలు	48-8-0	—
మినుములు	47-0-0	52-0-0
శనగలు	44-0-0	45-0-0
ఉలవలు	30-0-0	—
,, తె॥	36-0-0	—
వెల్లుల్లి	53-0-0	58-0-0
మిర్చి	210-0-0	260-0-0
చింతపండు	181-0-0	225-0-0
ఉల్లిగడ్డ	23-0-0	31-0-0
గోధుమలు	85-0-0	91-0-0
మక్కగోధుమలు	81-0-0	82-0-0
కుసుమలు	55-0-0	57-0-0
నువ్వులు	95-0-0	112-0-0
ఇలాతిపలుకు చి॥	64-8-0	—
ఇలాతిపలుకు పె॥	88-0-0	90-0-0
అమిదాలు	68-0-0	—
వత్తిగింజలు	38-0-0	44-0-0
నూనె	17-0-0	—
కందిపప్పు పె॥	70-0-0	80-0-0
కందిపప్పు చి॥	60-0-0	69-0-0
మినప పప్పు	68-0-0	71-0-0
పెసర పప్పు	68-0-0	71-0-0
శనగ పప్పు	48-0-0	53-0-0
గిలకశనగ పప్పు	75-0-0	78-0-0
అంక పప్పు	48-0-0	—
పనియాలు	66-4-0	127-8-0
ఇలాతికాయ	58-0-0	65-0-0
,, పె॥	60-0-0	62-0-0

దెబ్బడ భూమయ్య నారాయణ

వెండి, బంగారం నగల వర్తకులు
సిద్ధిఅంబర్ బజార్ / హైద్రాబాద్-ద.

శేజావు బంగారం	125-25
కిహన్ మార్క్ బిళ్లలు	125-50
వెండి తు॥ 100 కి॥	208-50
వెండి తు॥ 1 కి॥	2-10
నవరత్న	81-00

Edited by K. S. Subrahmanyam, published by Smt. Sita-Yudhvir, and printed at the Janatha Trust Press, Gandhi Bhavan, Mukaramjahi Road, Hyderabad.

ఇండియా, స్వీడన్‌ల విధానాలు

ఎర్లాండర్ వివరణ

మద్రాసు, డిసెంబర్ 22

ప్రపంచాన్ని పీడించే అనేక ప్రస్తుత సమస్యలపై ఇండియా, స్వీడన్‌ల వైఖరులలో సారూప్యత ఉన్నదని స్వీడన్ ప్రధాని నేడు మద్రాసు ముఖ్య మంత్రి చేసిన విందులో ప్రసంగిస్తూ చెప్పారు. ప్రపంచంలోని అన్ని జాతులకు సమాన ప్రతిపత్తి ఉండాలనే ఉభయ దేశాలు వాదిస్తున్నాయనీ, ఈ వాదాన్ని ప్రపంచం గుర్తించినప్పుడే ప్రపంచ పరిస్థితులు బాగుపడతాయనీ ఆయన అన్నారు.

మంత్రుల పర్యటన

సహకార మంత్రి పర్యటన

హైద్రాబాద్, డిసెంబర్ 23

సహకార మంత్రి శ్రీ మెహదీ నవాజ్ జంగ్ జనవరి 4 వ తేదీ రాత్రి 10-05 గంటలకు బైలుదేరి గుంటకల్ వెళ్ళి అచ్చట నుంచి ఉరవకొండ వెడతారు. జనవరి 7 వ తేదీ ఉ॥ 5-40 గంటలకు హైద్రాబాదుకు తిరిగివస్తారు.

* * *

హోం మంత్రి పర్యటన

రాష్ట్ర హోం శాఖా మంత్రి శ్రీ ఎం. నరసింగరావు డిసెంబర్ 25 వ తేదీ ఉ॥ 8-30 గంటలకు బైలుదేరి సదాశివపేట, సంగారెడ్డి, చౌటుకూరులకు వెళ్ళి ఆదేరోజు రాత్రి 8 గంటలకు రాజధానికి తిరిగి వస్తారు.

ప్రీ-ప్రొఫెషనల్ కోర్సు పరీక్షలు

హైద్రాబాద్, డిసెంబర్ 23

1960 మార్చి ఆ తరువాత నుంచి జరిగే ఉస్మానియా విశ్వ విద్యాలయంలోని వివిధ ప్రీ- ప్రొఫెషనల్ కోర్సు పరీక్షలకు యీ క్రింద పేర్కొనబడిన నిబంధన వర్తింప చేయబడుతుంది.

"ఒక అభ్యర్థి మొత్తం మీద సగటున 45 శాతం మార్కులు పొంది ఒకటి లేక అంతకంటే ఎక్కువ సబ్జెక్టులలో తప్పినట్లయితే అతడు తప్పిన సబ్జెక్టులలో మళ్లీ పరీక్ష ఇవ్వటానికి అనుమతి ఇవ్వబడుతుంది."

చిన్న నీటి వనరులు, ఆరోగ్య పథకాల మంజూరి

హైద్రాబాద్, డిసెంబర్ 23

రెండవ పంచవర్ష ప్రణాళికా కార్యక్రమంలో చేర్చబడ్డ యీ దిగువ పనులు మంజూరైనవి. ఇవి మహబూబ్ నగరం జిల్లావి. 1 గద్వాలతాలూకా మోదుల బండలోని సాకమ్మచెరువు పునర్నిర్మాణం. 2. ఉప్పెర పల్లిలోని పెద్ద చెరువుకు అత్యవసర మరమ్మతులు, 3. కొల్లాపూరు తాలూకా జమ్మాపూర్ లోని బస్వన్ కుంటకు అత్యవసర మరమ్మతులు. ఈ మూడు పనులూ అమలు పరచ బడటానికై అప్పగించబడినవి.

దేవరకద్ర మొదటి అంచెజ్లాకులోని పేదూరు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ, కుటుంబ నియంత్రణ క్లినిక్‌ను నిర్మించడానికి రూ. 25,000ల మొత్తం, మఖ్తల్ తాలూకాలో విత్తనాల స్టోరును నిర్మించడానికి రూ. 9,200 మొత్తం మంజూరు చేయడమైనది.

శృంగేరి పీఠాధిపతి శంకరాచార్యస్వామి

జనవరిలో నగరానికి రాక

హైద్రాబాద్, డిసెంబర్ 23

శృంగేరి శారదా పీఠాధిపతులు అభినవ విద్యా తీర్థ జగద్గురు శంకరాచార్య స్వాములవారు వచ్చే జనవరి నెలాఖరున హైద్రాబాద్‌కు వస్తారు. శంకరాచార్య స్వాములవారు ఇక్కడ ఒక నెలరోజులపాటు ఉంటారు.

1799 సంవత్సరం తర్వాత, అంటే గత 160 సంవత్సరాలు శంకర మఠాధిపతులెవరైనా హైద్రాబాద్ నగరానికి రావటం తటస్థ పడలేదు.

వినోబాజీకి ఎస్పరెంటో భాష

బొంబాయి, డిసెంబర్ 23

ప్రపంచంలోని అన్ని భాషలవారు పరస్పరం మాట్లాడుకొనడానికి సులభంగా ఉండే ఎస్పరెంటో అనే నూతన భాషా నిపుణుడు ఆచార్య వినోబా భావేకు ఆ భాషను నేర్పే నిమిత్తం మన దేశానికి వచ్చారు.

రాజస్థాన్‌లో వినోబాజీ పాదయాత్ర సందర్భంలో ఈ నిపుణుడు ఒక నెలపాటు ఆయనతో ఉండి ఈ భాషను ఆయనకు నేర్పగలరు.

ఖర్గపూర్ ఇంజనీరింగ్ కళాశాల

కలకత్తా, డిసెంబర్ 23

ఖర్గపూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఈ నెల 28వ తేదీన రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ స్వాగతోపన్యాసమిస్తారు.

ఇండియాపై అయూబ్ అభిప్రాయాలు

సవరణ ప్రకటన

కరాచీ, డిసెంబర్ 23

ఈమధ్య టైమ్స్ న్యూస్ ప్రత్యేక విలేఖరితో మాట్లాడుతూ పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ అన్న మాటల అర్థాన్ని వివరిస్తూ ఆయన నేడొక వివరణను చేశారు.

"టైమ్స్ న్యూస్ విలేఖరికిచ్చిన ఇంటర్వ్యూలోని అంశాలు అపార్థం కలిగించేవిగా ఉన్నాయి. ఇండియాలో తప్పక సైనికపాలనరాగలదనిఅయూబ్ ఖాన్ అభిప్రాయ పడుతున్నట్లు అభిప్రాయంకలిగే అవకాశం ఉంది ఆ ఇంటర్వ్యూలో చెప్పిన అభిప్రాయాలనుసరిగా ప్రకటించడం జరగలేదు. ఒత్తిడులకు, ప్రభావాలకులోనై పాకిస్తాన్ లో ముస్లింలీగు కూలిపోయిందనీ, అటువంటి పరిస్థితులే ప్రస్తుతం కాంగ్రెస్ సంస్థలో కన్పిస్తున్నాయనీ ఆయన అన్నారు.

"కాంగ్రెస్ పార్టీ విచ్ఛిన్నమైతే సైనిక విప్లవానికి ముందు పాకిస్తాన్ ఎదుర్కొనిన పరిస్థితివంటిదానినే భారత దేశం కూడా ఎదుర్కొనవలసివస్తుందని ఆయన అభిప్రాయం. ఈ విషయంలో ఊహాగానాలు ఏవైనా జరిగితే అవి విలేఖరి అభిప్రాయాలేకాని పాకిస్తాన్ అధ్యక్షుని వికావు" అని అధ్యక్షుని పౌర సంబంధోద్యోగి విడుదలచేసిన ప్రకటనలో పేర్కొనబడింది.

బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

(1 వ పేజీ తరువాయి

అవినీతిని రూపుమాపేందుకు ఇతర మార్గాలు అన్వేషించాలనీ మంత్రి సంజీవయ్య సమాధానం చెప్పారు.

రెవెన్యూ మంత్రి ఆర్డర్లు

రెవెన్యూ బోర్డు ఉత్తరువులపై వచ్చిన అప్పీళ్ళ సందర్భంలో 1952నుండి 1957 డిసెంబర్ వరకు లోగడ రెవెన్యూ మంత్రి జారీచేసిన ఉత్తరువులన్నీ న్యాయరీత్యా చెల్లుబడి అయ్యేట్లు చేస్తున్న ఒక బిల్లును రెవెన్యూ మంత్రి ప్రవేశపెట్టారు. చర్చ అనంతరం బిల్లు ఆమోదించబడినది. తర్వాత హైద్రాబాద్ పంచాయతీల (ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లును ఉపసంహరించుకొనేందుకు ఆర్థిక మంత్రి అనుమతి కోరగా సభ అందుకు అనుమతి నిచ్చినది.

భూమి తనఖా బ్యాంకుల సంలీనం

కేంద్ర భూమి తనఖా బ్యాంకు (ఆంధ్ర)ను హైద్రాబాద్ కేంద్ర భూమి తనఖా బ్యాంకును సంలీనం చేసే బిల్లును సహకార మంత్రి ప్రవేశ పెట్టారు. ఈ బిల్లును తెలంగాణా ప్రాంతీయ సంఘం పరిశీలనకు పంపుటకు అసెంబ్లీ ఆమోదించినది.

రుణ పత్రాల రూపంలో నష్ట పరిహారం

రెవెన్యూ మంత్రి ప్రవేశ పెట్టిన మద్రాసు ఎస్టేట్స్ అక్విజిషన్ (ఇనాం గ్రామాల మార్పు) ఆంధ్ర ప్రదేశ్ సవరణ బిల్లు పరిశీలన వాయిదా వేయాలని పలువురు సభ్యులు చేసిన సూచనను రెవెన్యూ మంత్రి ఆమోదించారు. అందువల్ల ఆ బిల్లుపై ఓటింగ్ జరగకుండా అసెంబ్లీ సమావేశాలు వాయిదా పడినాయి.

జమీందారులకు, ఇనాముదారులకు చెల్లించవలసిన నష్ట పరిహారం నగదు రూపంలో గాక ప్రభుత్వ రుణ పత్రాల రూపంలో చెల్లించేందుకు యీ బిల్లు వీలు కలిగిస్తుంది కొన్ని భూముల విషయంలో నష్టపరిహారం మదింపు విషయంలో ప్రభుత్వానికి కలుగుతున్న కొన్ని అసౌకర్యాలను యీ బిల్లు తొలగిస్తుంది.

శీతాకాలం సమావేశాలు సమాప్తి

మూడు బిల్లులను ఆమోదించి, ఒక బిల్లును తెలంగాణా ప్రాంతీయ కమిటీ పరిశీలనకు పంపిన మీదట ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ శీతాకాల సమావేశం నేడు నిరవధికంగా వాయిదా పడినది.

రాత్రింబగళ్లు పికెటింగ్

భోపాల్, డిసెంబర్ 22

భోపాల్ మునిసిపల్ బోర్డుకు ఇటీవల ప్రభుత్వం నామినేట్ చేసిన ఆర్గురు సభ్యుల నివాస గృహాల ముందు కమ్యూనిస్టు వలంటిర్లు ఐదేసి మంది చొప్పున జట్లుగా ఏర్పడి రాత్రింబగళ్లు పికెటింగ్ చేస్తున్నారు. నామినేటెడ్ సభ్యులు తటస్థంగా ఉండాలని వారిపై ఒత్తిడి చేయటానికి ఈ పికెటింగ్ జరుగుతున్నది.

నగరంలో నేడు

విజయవాడ సంగీత కళాశాల ప్రధానాధ్యాపకులు శ్రీ యం. లక్ష్మీనరసింహాచారి సుల్తాన్‌బజార్ లోని వినాయకరావు హాలులో సాయంత్రం 5-30 లకు సంగీత కచేరీ చేస్తారు.

నెహ్రూ లేఖ

(1 వ పేజీ తరువాయి)

ఇవ్వనీ వాపించడం నాకు చాలా విచారం కలుగజేసింది. ఈ దురాక్రమణలే ప్రస్తుత పరిస్థితిని క్లిష్టం అందోళనను కలుగజేశాయి. ప్రస్తుత పరిస్థితికి సంబంధించిన కొన్ని ముఖ్య విషయాలను ప్రస్తావించి సెప్టెంబర్ 26న నేను వ్రాసిన లేఖకుగాని, నవంబర్ 6వ తేదీన పంపిన పత్రానికి కాని మీరు ఎటువంటి సమాధానాన్ని పంపలేదు.

"చైనాకు చెందిన భూభాగాలను భారత దళాలు ఆక్రమించాయని, లాంగ్జూవద్ద, కోంగ్కాకనుమ వద్ద మా దళాలు దురాక్రమణ చేసాయని మీరు చేసిన ఆరోపణలను నేను అంగీకరించజాలను. ఆ ప్రాంతాలలో మా గస్తీ స్థావరాలపై దాడి చెయ్యడం జరిగింది.

"వాంగ్ చెన్కోకనుమ వద్ద నిర్బంధించబడిన భారతీయుల పట్ల మీరు చూపిన "స్నేహపూర్వక వైఖరి" నిగురించి కూడా మీ లేఖలో ప్రస్తావించబడింది మీరు మాకు తిరిగి అప్పగించిన శ్రీ కరంసింగ్, చైనా గస్తీ దళం ఖైదీలుగా ఉన్నప్పుడు తన పట్ల, తన అనుచరులపట్లా చైనా అవలంబించిన విధానాన్ని గురించి ఒక ప్రకటన చేశారు. చైనా సైనికులు భారత ఖైదీల పట్ల చూపినఘోర ప్రవర్తన ఈ ప్రకటనవల్ల విశదం అవుతున్నది.

"వివరాలను రూపొందించడానికి, ఉభయదేశాల అధికారుల చర్చలకు మార్గదర్శకంగా ఉండే సూత్రాల విషయంలో ఒక ఒడంబడికకు రావడానికి మీరూ, నేను డిసెంబర్ 26 న సమావేశం కావాలని కూడా మీరు సూచించారు. మనదేశాల మధ్య ఉన్న వివాద సమస్యలపై చర్చలు జరపడానికీ, పరిష్కార విధానాలకై ప్రయత్నించడానికీ నేను ఎప్పుడూ సిద్ధమేనని నవంబర్ 16 వ తేదీ లేఖలోనూ, అంతకు ముందూకూడా తెలియజేసియున్నాను వాస్తవిక విషయాలపట్ల ఎంత మాత్రం ఏకాభిప్రాయం లేనప్పుడు సిద్ధాంత విషయాలలో అంగీకారం కుదుర్చుకొనడం ఏవిధంగా సాధ్యమౌతుంది? కనుక సెప్టెంబర్ 26న మేము వ్రాసిన ఉత్తరానికి, నవంబర్ 4వ తేదీని పంపిన పత్రానికి వాగ్దానం చేసిన జవాబు వచ్చేవరకు, తరువాత తీసుకొనవలసిన చర్యల విషయంలో, సంకోచించటం మంచిదని నేను భావిస్తున్నాను, వచ్చే కొద్దిరోజులలోనూ రంగూన్ కానీ, మరే స్థలానికి కాని రావడం పూర్తిగా నాకు అసాధ్యమని నేను స్పష్టం చెయ్యదలచాను.

"మీ లేఖలోని పలువరి పేరాలో మీరు వెల్లడించిన భావాలను ప్రస్తావించకుండా ఈ ఉత్తరాన్ని నేను ముగించకూడదని భావిస్తున్నాను. మీరు చెప్పినట్లు, ప్రస్తుతం ఉన్న వెనుక బడిన స్థితి నుంచి ఉద్ధరించుకొనడానికి దీర్ఘకాలికమైన శాంతియుత పునర్నిర్మాణ కార్యక్రమం మన ఉభయ దేశాల ప్రధాన లక్ష్యంగా ఉండాలన్న విషయంలో నేను మీతో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. మన ఉభయ దేశాల మధ్య కాని, ప్రపంచంలో కాని ఉద్రిక్తతను అధికం చేసే ఏ చర్యలలోనూ మనం భాగస్వాములుగా ఉండరాదని మీరు వెల్లడించిన అభిప్రాయంతో కూడా నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ప్రపంచంలో ఉద్రిక్తత సడలుతున్న విషయాన్నీ, శాంతికి అనుకూలమైన విధంగా ప్రపంచ పరిస్థితి పరిణామం చెందుతున్నదన్న విషయాన్నీ భారత దేశం సంతోషంతో గుర్తించింది. మన ఉభయ దేశాల మధ్య సంబంధాన్ని వృద్ధి చేయవలసిన అవశ్యకత ఉన్న విషయం అటుంచి, ఈమధ్య మన ఉభయ దేశాల మధ్య అనేక సంఘటనలు జరిగినా, ప్రపంచ పరిణామాల దృష్ట్యా నేను శాంతియుత మార్గాలను గురించి పదేపదే వక్కాణించడం జరుగుతున్నది."

ఇట్లు
మీ శ్రేయోభిలాషి,
(సం) జవహర్లాల్ నెహ్రూ.

సైనిక చర్యలకు వ్యవధి

(1వ పేజీ తరువాయి)

మంది సభ్యులు వ్రాసిన లేఖ విషయాన్ని కూడా ప్రధాని ప్రస్తావించినట్లు తెలుస్తున్నది.

కానాపత్రాన్ని చూపలేదనీ, సభ్యులపై నిర్బంధాలు లేనప్పుడే సంస్థ బలపడుతుందనీ, అయితే సభ్యుల కివ్వబడిన స్వేచ్ఛను సంస్థ విచ్ఛిన్నతకు దారితీసేలా వినియోగించరాదనీ ఆయన అన్నట్లు తెలుస్తున్నది.

శ్రీ మిశ్రా చర్యల పట్ల శ్రీ ఫిరోజ్ గాంధీ తీవ్ర అభ్యంతరాన్ని తెలియచేసి ప్రభుత్వ సిద్ధాంతాలకు సంబంధించినంత వరకు ఉప మంత్రులు కొన్ని ప్రమాణాలకు కట్టుబడి ఉండాలని సూచించినట్లు తెలుస్తున్నది.

దేశంలో కాంగ్రెస్ పరిస్థితిని సమీక్షించి అనేక ప్రభావాలు, ప్రతిప్రభావాలు దేశంలో ఉద్భవిల్లుతున్నా కాంగ్రెస్ సంస్థ ఆంతరంగిక ఉత్సాహం సంతృప్తికరంగా ఉందని ప్రధాని అన్నట్లు కూడా తెలుస్తున్నది.

మానుకోట, డిసెంబర్ 21

మానుకోటలోని శ్రీరామ లింగేశ్వర స్వామి ఆలయం సహాయార్థం శ్రీ ఆబ్బూరి ప్రసాదరావు బృందంవారు జనవరి 2 తేదీన ఇక్కడ కురుక్షేత్ర నాటకం ప్రదర్శించనున్నారు.

6 వ దిగ్విజయ సంయుక్త వారం!
బసంత్ పిక్చర్స్ వారి
హనుమాన్ పాతాళవిజయం
కొన్ని దృశ్యాలు గేవాకలర్ లో)

గింజ
మహీపాల్
పాల్‌శర్మ
బి. ఎమ్. వ్యాస్
కృష్ణకుమారి
ప్రభాత్ హైదరాబాద్
అలంకార్ సికింద్రాబాద్
లక్ష్మి వరంగల్
ఆటల సమయాలు: 6-30, 9-30
[Nima] —చిత్ర రిలీజ్—

5 వ దిగ్విజయ సంయుక్త వారం!
ఆల్ ఇండియా పిక్చర్స్ వారి
జవానీకి హవా
తారాగణం: వైజయంతీమాల, ప్రదీప్‌కుమార్, పూర్ణిమ, హెలెన్, రాజ్ మెహరా, అన్వర్ హుస్సేన్, షమ్మీ, జానీవాకర్.
దర్శకత్వం: ఎం. సాదిక్ సంగీతం: రవి
అశోక్ హైద్రాబాద్ మనోహర్ సికింద్రాబాద్
ఆటల సమయాలు: 6-30, 9-30
(Trupix) — విజయ రిలీజ్ —

నేడే చూడండి! నేడే చూడండి!!
నల్లపరెడ్డి బ్రదర్స్ వారి
పెద్ద కోడలు
ఎస్.వి. రంగారావు, సూర్యకళ, పండరీబాయి, రీటా, మైనావతి, బాలాజీ, టి. ఆర్. రామచంద్రన్.
దర్శకుడు: యోగానంద్
రాహత్ హైద్రాబాద్ రాజేశ్వర్ సికింద్రాబాద్ రేపటి నుంచి కమల్ హైద్రాబాద్
ఆటల సమయాలు: 6-00, 9-30.
(Trupix) — సుందర్ పిక్చర్స్ సర్క్యూట్ రిలీజ్ —

రేపు మధ్యాహ్నం 2-30 గంటలకు
బ్రహ్మాండమైన విడుదల!
చిత్ర టాకీస్‌లో-సికిందరాబాద్
ఇటువంటి పూజ్యులు శతాబ్దంలో ఒకసారి మాత్రమే ఉద్భవిస్తారు...శ్రవణానందకరమైన సంగీతంతోను, మనోల్లాసాన్ని కలిగించే ట్రిక్ సీనులతోను నిండిన చిత్రరాజం...

నటీనటులు: ఎస్. వి. రంగారావు, శ్రీరంజని, శాంతకుమారి, కాంతారావు, పెరుమాళ్లు, ఏ. వి. సుబ్బారావు, రఘురామయ్య.
దర్శకుడు: బి. సుబ్బారావు సంగీతం: మల్లేశ్వరరావు
త్వరలో: కమల్-హైదరాబాద్
(Trupix) — మహేశ్వరీ పిక్చర్స్ రిలీజ్ —

6వ దిగ్విజయ సంయుక్త వారం!
సాగర్ హైదరాబాద్ సెలెక్టు బొలారం మార్కండేయ వరంగల్
విశవ్ ప్రొడక్షన్స్ వారి
పెళ్లిమీదపెళ్లి
శుభాకాంక్షలు జి. విఠల్ ఆచార్య
నిర్మాత: రాజశేఖర్ నాగేంద్ర. దర్శకత్వం: జి. కృష్ణమూర్తి
ఆటల సమయాలు: 6-00, 9-30 - ఈస్ట్ ఇండియా రిలీజ్ -

నేడే చూడండి!
విక్రమ్ ప్రొడక్షన్స్ వారి
మహిషాసుర మర్దని



జానకి, సంధ్య, సూర్యకళ, కుచలకుమారి, రాజనాల, నాగయ్య, రాజ్‌కుమార్, ఉదయకుమార్.
దిల్‌షాద్ హైద్రాబాద్ ప్యారడైజ్ సికింద్రాబాద్ తర్వాత చిత్రం: రామా వరంగల్
ఆటల సమయాలు: 6-00, 9-45.
(Nima) — నవయుగ రిలీజ్ —

రేపు మ॥ 2-30 కు మ్యాటినీతో విడుదల!
స్త్రీ అబల కాదు. సమయం వస్తే పర్వతాలను సహితం ఛేదించే శక్తి స్త్రీలో ఉందని నిరూపించే చిత్రం



సాగర్ హైదరాబాద్ మినర్వా సికిందరాబాద్
[Trupix] -విజయా రిలీజ్-